## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హ్రజత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5
సంచిక 6
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**06 ఫిబ్రవరి 2020, 11 జమాదిఉస్సాని 1441, హి.ఖ, 06 తబ్లీఘ్ 1399, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لَقَدۡ مَنَّ اللّٰہُ عَلَی الۡمُؤۡمِنِیۡنَ اِذۡ بَعَثَ فِیۡہِمۡ رَسُوۡلًا مِّنۡ اَنۡفُسِہِمۡ یَتۡلُوۡا عَلَیۡہِمۡ اٰیٰتِہٖ وَیُزَکِّیۡہِمۡ وَیُعَلِّمُہُمُ الۡکِتٰبَ وَالۡحِکۡمَۃَ ۚ

" విశ్వాసులలో వారి నుండే ఒక ప్రవక్తను పంపి అల్లాహ్ నిశ్చయముగా వారికి గొప్ప ఉపకారమే చేసెను. అతడు వారికి అతని సూక్తులు చదివి వినిపించును వారిని పవిత్రీకరించును, వారికి గ్రంథమును బోధించి వివేకమును అందించును. ' (ఆలే ఇమ్రాన్: 165)

**ఈ సమాజమును నిర్జీవ సమాజమని నిర్ణయించి దైవజ్ఞానంతో సత్కరించినప్పుడు ఆచరణాత్మకముగా కూడ కృతజ్ఞతగా వ్యవహరించడం విధ్యుక్తధర్మమగును.**
**సద్గుణాలు సంస్కర్ణ వంతుడైన మానవుడికి నిదర్శనాలు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. సాధారణముగా అహదీస్ షరీఫ్‌లో నోటి ద్వారా, చేతుల ద్వారా గాని ఇతరులకు హాని తలపెట్టని వాడే ముసల్మానుడని ముసల్మానులను గూర్చిన పరిచయం గలదు.**
**ఉపదేశము: హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

పాముల పుట్టల మధ్య నడవమని ఆదేశించబడిన వ్యక్తి కనికరించ బడుటకు అర్హుడు. అనగా భయంకరమైన విపత్తులు, అసంఖ్యాక సమస్యలు ఎదురైనవారని అర్థం. అందుకే ఇది కనికరించబడునట్టి సమాజం కావున ఈ సమాజమును నిర్జీవ సమాజమని పిలువడం జరుగుతుంది. మానవునికి క్లిష్ట సమస్యను అప్పగించినప్పుడు ఆ క్లిష్ట సమస్య కనికరించబడుటకు అర్హుడిని చేస్తుంది. అనుభవజ్ఞులైన దుష్టులు, చెడు ఆలోచనలు గల పాపాత్ములను ఎదురించుటకు నిలబడడం, మరల నిరక్ష్యరాసులు. పైగా హ్రజత్‌గారు తెలిపారు. మేము నిరక్ష్యరాసులము. మాకు విధి విధానాలు తెలియవు. ఈ విధముగా నిరక్ష్యరాసులకు జిత్తులమారితనంలో, దుష్టత్వంలో చాలా అనుభవం ఉన్నవారితో పోరాడవలసి వచ్చింది. అందుకే ఆ సమాజానికి నిర్జీవ సమాజమని నామకరణం చేయడమైనది. కావున వారు అల్లాహ్ కనికరంనకు అర్హులుగా భావించబడినందుకు ముసల్మానులు ఎంతగా సంతోషించ వలెను. ప్రజలకు జిత్తులమారి తనంను గూర్చి తెలియని సమయంలో మతమును గూర్చి బోధించు ప్రవక్తలు అవతరించేవారు. వారిలో కొందరు తమ తమ జాతులలో నుండే అవతరించారు. కాని నేడు ప్రజలు జిత్తులమారితనంలో, ప్రాపంచిక విజ్ఞానంలో, సామాన్య, తాత్విక జ్ఞానంలో ఆరితేరిపోయారు. సన్మార్గులకు ఈ ప్రాపంచిక బాహ్య విజ్ఞానం, అతి తెలివి తేటలు, వారి క్రూరమైన ఎత్తుగడలు, జిత్తులను గూర్చి అవగాహన చాలా తక్కువగలదు. ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. ఓ ఈసా! నేను నీ తదుపరి విద్య, విజ్ఞానం లేని ఒక సమాజంను పుట్టించ దలిచాను అని తెలుపగా, అనగా నిరక్ష్యరాస్య సమాజం. అందుకు హ్రజత్ ఈసా(అ) يَارَبِّ كَيْفَ يَعْرِفُوْنَكَ؟ ఓ అల్లాహ్! ఒకవేళ వారు విద్య విజ్ఞానం లేనివారైనచో వారు నిన్ను ఎలా గుర్తించెదరు?. అని ప్రశ్నించెను. అందుకు అల్లాహ్ తాలా నేను వారికి నా విద్యను, విజ్ఞానంను అందించెదను అని సమాధాన మిచ్చెను.

### ముసల్మానులకు ఆకాశ విజ్ఞానంతో అనుబంధము గలదు:-

మన వ్యతిరేకులకు ఈ ప్రాపంచిక పరిజ్ఞానం ఉన్నట్లుగానే ముసల్మానులకు దైవజ్ఞానంతో అనుబంధము గలదు. ఒక అనాగరిక ముసల్మానుడి స్వచ్ఛమైన దివ్యస్వప్నం, నిజమైన కలలు గొప్ప గొప్ప తాత్వికుల, బిషఫ్‌ల, పండితుల స్వప్నాల కన్న ఎంతో శక్తివంతమై యుండును. ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ (జుమా:5) కావున ముసల్మానులు తమ స్వచ్ఛమైన పరోపకారైన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపు కోవలెను. ఎందుకనగా అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేస్తున్నాడు. لَئِنْ شَكَرْتُمْ لَاَزِيْدَنَّكُمْ وَلَئِنْ كَفَرْتُمْ اِنَّ عَذَابِيْ لَشَدِيْدٌ (ఇబ్రాహీం: 8) అనగా ఒకవేళ మీరు నాకు కృతజ్ఞులుగా ఉన్నచో నేను మీకు అనుగ్రహించిన బహుమానములను మీ కొరకు అధికం చేయుదును, ఒకవేళ మీరు కృతజ్ఞత రహితముగా వ్యవహరించినచో నా శిక్ష చాల భయంకరముగా ఉండును. కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఈ సమాజమును నిర్జీవ సమాజమని నిర్ణయించి దైవజ్ఞానంతో సత్కరించినప్పుడు ఆచరణాత్మకముగా కూడ కృతజ్ఞతగా వ్యవహరించడం విధ్యుక్తధర్మమగును. మొత్తానికి اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ లో ముసల్మానులందరు ఇయ్యాక నఅబుదూకు తప్పనిసరిగా ప్రాధాన్యతనివ్వ వలెను. ఎందుకనగా ఇయ్యాక నఅబుదూను ఇయ్యాక నస్తయీన్ కంటే ముందు ప్రస్తావించడం జరిగింది. కావున ముందుగా ఆచరణాత్మకముగా కృతజ్ఞత తెలుపవలెను. ఈ భావమే اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ లో గలదు. అనగా దుఆ చేయుటకు ముందు బాహ్య స్థితి గతులను సానుకూలంగా, పాక్షికముగా ఉండు నట్లు చూసుకోవలెను. ఆ తరువాత దుఆ చేయవలెను. అందుకై ముందుగా సిద్ధాంతపరంగా, గుణగణాల పరంగా, అలవాట్లు అభిరుచుల పరంగా సంస్కరించబడాలి. తదుపరి اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ దుఆ చేయాలి.

### సద్గుణాలు సంస్కర్ణ వంతుడైన మానవుడికి నిదర్శనాలు:-

ఇప్పుడు నేను మీముందు అతి ముఖ్యమైన విషయమును ప్రస్తావించదలిచాను. మన జమాఅత్ సభ్యులు నిర్లక్ష్యం, అశ్రద్ధతో ఆలకించకూడదు. సద్గుణాలు సంస్కర్ణ వంతుడైన మానవుడికి నిదర్శనాలు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. సాధారణముగా అహదీస్ షరీఫ్‌లో నోటి ద్వారా, చేతుల ద్వారా గాని ఇతరులకు హాని తలపెట్టని వాడే ముసల్మానుడని ముసల్మానులను గూర్చిన పరిచయం గలదు.

....... اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ అనే దుఆను నేర్పించుటలో గల అల్లాహ్ ఆంతర్యమేమనగా, మానవుడు ఎల్లప్పుడు మూడు విషయాలను దృష్టి యందుంచు కోవాలి. మొదటిది: సద్గుణాలు, రెండవది: సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడం, మూడవది: ఆచరణాత్మక స్థితి. ఒక విధముగా చెప్పదలచినచో మానవుడు దేవుడు అనుగ్రహించిన శక్తి సామార్థ్యముల వలన తమ పరిస్థితులను చక్కదిద్దుకోవాలి. ఆ తరువాత అల్లాహ్‌ను యాచించవలెను. అంతమాత్రమున సంస్కరించు సమయంలో దుఆ చేయకూడదని అర్థం కాదు. ఆ సమయంలో కూడ దుఆలు చేస్తూండాలి. ఇయ్యాక నఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్‌లో ఏ మాత్రం దూరం లేదు. కాని ఇయ్యాక నఅబుదూలో కాలం ముందున్నది. ఎందుకనగా మన దుఆ మరియు మన విన్నపం లేకుండానే అల్లాహ్ తాలా మనలను తన దయాగుణంతో మానవులుగా పుట్టించాడు. రకరకాల శక్తి సామార్థ్యములను, అనుగ్రహములను అనుగ్రహించాడు. ఆ సమయంలో మనం దుఆయే చేయలేదు. అప్పుడు కేవలం దేవుని అనుగ్రహమే పనిచేసింది. అందుకే దీనిని ముందు ప్రస్తావించడం జరిగింది.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 109-110, ప్రచురణ 2018, ఖాదియాన్)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత ఖుత్బాలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ప్రస్తావన జరుగుచుండెను. వారి గురించి నేడు కూడ మరికొన్ని విషయములను ప్రస్తావించెదను. బైఅతె అఖ్బ సానియా సందర్భమున నియమించబడిన 12 మంది (నఖీబ్) పర్యవేక్షకులలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఒకరు.

"వీరు ఖజ్రజ్ తెగలోని బనూ సాయిదహ్ వంశముకు చెందినవారు. పైగా ఖజ్రజ్ తెగమొత్తానికి వీరు నాయకులుగా ఉండేవారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర హయాంలో వీరు గొప్ప అన్సార్ అనుచరులలో పరిగణించబడేవారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు ఖిలాఫత్ కొరకు కొందరు వీరి పేరును కూడ సూచించిరి." అనగా అన్సార్‌లలో నుండి వీరి పేరును సూచించడం జరిగింది. .. " వీరు హజ్రత్ ఉమర్ రజి కాలములో మృతి చెందిరి."

మేము బనూ మాలిక్ బిన్ నజ్జార్ గృహములో ఉండేవారము. మా కుటుంబ సభ్యులలో ముగ్గురు లేదా నలుగురు వ్యక్తులు ఒక్కొక్క రోజు ఒక్కొక్కరిగా క్రమం తప్పకుండా రాత్రి వేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు భోజనం తీసుకవెళ్ళే వారము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి (రజి) గృహములో 7 నెలల వరకు బస చేసిరి. ఆ రోజులలో హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) మరియు హజ్రత్ అసద్ బిన్ బిన్ జురారహ్ (రజి)ల గృహాల నుండి ప్రతిరోజు ఒక పల్లెము నిండా భోజనం హుజూర్ (స) కు పంపేవారు. ఏ ఒక్కరోజు కూడ వారు పంపకుండా లేరు. ఇక్కడ మనకు తెలిసిన విషయమేమనగా ప్రారంభ రోజులలో అనగా మొదటి 7 నెలల వరకు క్రమం తప్పకుండా భోజనం పంపించేవారు.

"ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని సార్లు స్వయముగా అనుచరులను వెంట తీసుకొని యుద్ధానికి బయలుదేరేవారు, మరికొన్ని సార్లు ఒక అనుచరుడిని అమీర్‌గా నియమించి వారి ఆధ్వర్యంలో సైన్యాన్ని పంపేవారు." చరిత్రకారులు ఈ రెండు రకాల విధానాలకు రెండు పేర్లను పెట్టడం జరిగింది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా పాల్గొన్న యుద్ధమును చరిత్రకారులు ఘజ్వా అని నామకరణం చేసిరి. అదే విధముగా ఆం హజ్రత్ సల్లెల్లాహు అలైహి వసల్లం గాకుండా మరొక అనుచరుడిని నాయకుడిగా లేదా అమీర్‌గా నియమించి వారి ఆధ్వర్యంలో చేపట్టిన యుద్ధాలకు సరియ్య లేదా బఅస అని నామకరణం చేసిరి.

నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం జెండా హజ్రత్ అలీ వద్ద వుండేది. అన్సార్ జెండా హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ వద్ద వుండేది. యుద్ధము తీవ్ర రూపం దాల్చినప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్ పతాకము వద్ద వుండేవారు.

రసూలుల్లాహ్ సల్లెల్లాహు అలైహి వసల్లం బదర్ ప్రాంతములో వారిని అనగా అవిశ్వాసులను ఎదురించిరి. అల్లాహ్ తాలా ఆ యుద్ధంలో అవిశ్వాసుల , ఖురైషుల గొప్ప గొప్ప నాయకులను నేలకొరిగించెను. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ మరియు అతని అన్యారాధ, విగ్రహారాధన మిత్రులు ఈ పరంపర వైభవమును చాటుచున్నదని కొనియాడసాగిరి. అవిశ్వాసుల ఓటమిని చూసిన తరువాత వారికి నమ్మకం కుదిరింది. అప్పుడు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇస్లాంపై స్థిరముగా ఉంటామని బైఅత్ చేసి ముస్లిములైనారు.

ఉహద్ యుద్ధము కంటే ముందు ఒక రోజు శుక్రవారము సాయంత్రమున హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ ఉసైద్ బిన్ హజీర్, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఆయుధములు ధరించి మస్‌జిద్ నబ్వీలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తలుపు వద్ద ఉదయం వరకు పహారా ఇచ్చిరి. ఉహద్ యుద్ధము కొరకు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలు దేరుటకు తమ గుర్రముపై స్వారి అయ్యి, భుజానికి విల్లును తగిలించుకొని, భర్చిని చేత పట్టుకొని భయలు దేరగా, హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ హుజూర్ (స) ముందు పరుగెత్తసాగిరి. ఈ ఇద్దరు అనుచరులు రక్షణ కవచమును ధరించి యుండిరి. మిగిలిన వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుకాల ప్రయాణించ సాగిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇట్లు వేడుకొనిరి. నేను నా తల్లి మరణించిన సమయంలో లేను. కావున నేను నా తల్లి తరపున ఏమైనా దానము చేసినచో అది వారికి ప్రయోజనము కలిగించునా?. బదులుగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం అవునని తెలిపిరి. అప్పుడు మరల వారు (రజి) ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం నేను మిమ్ము సాక్ష్యముగా భావిస్తూ నా మిఖ్రాఫ్ తోట నేను వారి తరపున దానము చేస్తున్నాని వారు విన్నవించుకొనిరి.

సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 27 డిసంబర్ 2019 ( 27 ఫతహ్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత ఖుత్బాలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ప్రస్తావన జరుగుచుండెను. వారి గురించి నేడు కూడ మరికొన్ని విషయములను ప్రస్తావించెదను. బైఅతె అఖ్బ సానియా సందర్భమున నియమించబడిన 12 మంది (నఖీబ్) పర్యవేక్షకులలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఒకరు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 461, సఅద్ బిన్ ఉబాదహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్1990)

వీరిని గూర్చి సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి)గారు ఈ విధముగా వ్రాసారు. " వీరు ఖజ్రజ్ తెగలోని బనూ సాయిదహ్ వంశముకు చెందినవారు. పైగా ఖజ్రజ్ తెగమొత్తానికి వీరు నాయకులుగా ఉండేవారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర హయాంలో వీరు గొప్ప అన్సార్ అనుచరులలో పరిగణించబడేవారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు ఖిలాఫత్ కొరకు కొందరు వీరి పేరును కూడ సూచించిరి." అనగా అన్సార్‌లలో నుండి వీరి పేరును సూచించడం జరిగింది. .. " వీరు హజ్రత్ ఉమర్ రజి కాలములో మృతి చెందిరి." ( సీరత్ ఖాతమున్నబీయ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం సేకరణ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) పుట 230)

హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్, మున్జిర్ బిన్ అమర్, అబూ దజానా ఇస్లాం స్వీకరించినప్పుడు వీరు ముగ్గరు కలసి తమ తెగ బనూ సాయిదహ్ విగ్రహములను ధ్వంసము చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 461, సఅద్ బిన్ ఉబాదహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

మదీనాకు ప్రస్థానము చేస్తున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ సాయిదహ్ గృహముల వద్ద నుండి వెళ్ళిరి. అప్పుడు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్, మున్జిర్ బిన్ అమర్, అబూదజానా ఓ దైవ ప్రవక్తా! మీరు మా వద్ద వుండండి. మా వద్ద గౌరము, ధనము, బలము, దృఢత్వమున్నది అని వేడుకొనిరి. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ మరల ఇట్లు మనవి చేసిరి. ఓ దైవ ప్రవక్తా! నా కంటే ఎక్కువ ఖర్జూర తోటలున్న వ్యక్తి నా జాతిలో మరెవ్వరు లేరు, ఎవరికి నా కంటే ఎక్కువ బావులు లేవు, దీనికి తోడు ఆస్తి, బలం, అధిక సంఖ్య కూడ నాకు గలదు. బదులుగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అబూ సాబిత్! ఈ ఒంటె దారిని విడిచిపెట్టుము. ఇది దైవాదేశము మేరకు నడుచుకొనును అని సమాధానమిచ్చిరి. (సబీలుల్ హుదా

వర్రిషాద్ సంపుటి 3, పుట 272, అల్ బాబ్ సాదిస్ ఫి ఖదూమ సల్లల్లాహు అలైహి వసల్లం బాతినుల్ మదీనతు..... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993). ఇది తన ఇష్టముతో వెళ్లును. హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదహ్ (రజి) బనూ సఅద తెగకు చెందిన పర్యవేక్షకులు. ముందుగా తెల్పినట్లుగా నియమించబడిన పర్యవేక్షకులలో వీరొకరు.

ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలలో ఏ ఒక్కరి గృహాలలో నలుగురు అతిథులు చేతులు కడిగేవారు కాదని చెప్పుకునేవారు. కేవలం దులైమ్, వారి కుమారుడు ఉబాదహ్, వారి కుమారుడు సఅద్, వారి కుమారుడు ఖైస్ వీరు అతిథి మర్యాదలు చేసెవారు. దులైమ్ మరియు వారి కుటుంబసభ్యుల దానగుణంను గూర్చి కథలు కథలుగా చెప్పుకోవడం ప్రాచుర్యం పొందినది. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 441, సఅద్ బిన్ ఉబాదహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసి వచ్చిన తరువాత సఅద్ (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ప్రతిరోజు మాంసం మరియు మాంసపు షోరవలో రొట్టెముక్కలను ఉడికించి పంపేవారు. లేదడా మాంసంతో పాటు పాలతో చేసిన పాయసంను లేదా మాంసంతో పాటు ద్రాక్షపండ్లను పులియ బెట్టి తీసిన ద్రవమును మరియు ఆలీవ్‌పండ్లను లేదా క్రొవ్వును ఉడికించి పంపేవారు. అధికముగా మాంసంను మాత్రమే పంపేవారు. సఅద్ పంపిన ఆహారంను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు పవిత్రురాలైన సతీమణులు కూడ భుజించేవారు. (అత్తబుఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 461, సఅద్ బిన్ ఉబాదహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) అనగా ఆ భోజనం పవిత్ర సతీమణుల గృహాలకు కూడ పంపించేవారు. మరి కొన్ని కథనాలలో ఈ విధముగా గలదు. చాలా రోజుల వరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహములో వంటలు చేయుటకు ఏమి ఉండేవి కావు. (సహి బుఖారి కితాబుల్ హిబా వ ఫజిలిహా... బాబ్ ఫజిలులి హిబతు హదీస్ 2567)

బహుశా ప్రతి రోజు కాకుండా పదే పదే పంపేవారు కావచ్చును. లేదా ప్రారంభంలో పంపి ఉండవచ్చును. బహుశా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దాన గుణంను కల్గి ఉన్నందున పేదలకు, లేదా వచ్చిన అతిథులకు, అనుచరులకు వడ్డించేవారు, అందుకే బహుశా హుజూర్ (స) గృహాలలో వంట సామాగ్రి ఉండకపోవచ్చును.

మొత్తానికి మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి (రజి) గృహములో బస చేసిన రోజులలో హుజూర్ (స) వద్దకు ఎలాంటి బహుమానములు, అహార పదార్థములు వంటలు వచ్చేవి కావు. నేను మొదటి సారిగా హుజూర్ (స) కోసం తీసుకవచ్చిన వంట పదార్థం గోదమ రొట్టెలతో చేసిన పాయసం. మాసం మరియు పాలు. నేను వాటిని హుజూర్ (స) సన్నిధిలో ప్రవేశపెట్టి, ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భోజనాన్ని నా తల్లిగారు మీ కోసం పంపినారు అని విన్నవించుకోగా, హుజూర్ (స) అల్లాహ్ తాలా అందులో శుభములు కల్గించుగాకా! అని దుఆ చేసిరి. ఆపై హుజూర్ (స) అనుచరులను ఆహ్వానించగా వారు కూడ ఆ భోజనంలో నుండే భుజించిరి. మరల వారిట్లనిరి. నేను ఖాళి పల్లెమును తీసుకొని గడప వరకు చేరుకుంటుండగానే సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) కూడ ఒక పల్లెమును తీసుకొని వచ్చిరి. ఆ పల్లెమును వారి సేవకుడు తలపై మోసుకుంటూ వచ్చెను. ఆ పల్లెము చాలా పెద్దదిగా ఉండెను. నేను హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) ఇంటి గడప వద్దనే నిలబడి ఉన్నాను. అందులో ఏమి ఉన్నాయో చుద్దామని నేను ఆ పల్లెముపై ఉన్న వస్త్రమును తీసి చూడగా, మాసంతో చేసిన వంటకాలు గలవు. ఆ వంటకాలను ఆ సేవకుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించెను.

హజ్రత్ జైద్ (రజి) మరల ఇట్లనిరి. మేము బనూ మాలిక్ బిన్ నజ్జార్ గృహములో ఉండేవారము. మా కుటుంబ సభ్యులలో ముగ్గురు లేదా నలుగురు వ్యక్తులు ఒక్కొక్క రోజు ఒక్కొక్కరిగా క్రమం తప్పకుండా రాత్రి వేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు భోజనం తీసుకవెళ్ళే వారము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి (రజి) గృహములో 7 నెలల వరకు బస చేసిరి. ఆ రోజులలో హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) మరియు హజ్రత్ అసద్ బిన్ బిన్ జురారహ్ (రజి)ల గృహాల నుండి ప్రతిరోజు ఒక పల్లెము నిండా భోజనం హుజూర్ (స) కు పంపేవారు. ఏ ఒక్కరోజు కూడ వారు పంపకుండా లేరు. ఇక్కడ మనకు తెలిసిన విషయమేమనగా ప్రారంభ రోజులలో అనగా మొదటి 7 నెలల వరకు క్రమం తప్పకుండా భోజనం పంపించేవారు. ఆ తరువాత కాలంలో కూడ పంపి ఉండవచ్చును, కాకపోతే ప్రతిరోజు పంపక పోవచ్చును. మరల ఇట్లనిరి. ఈ విషయమును గూర్చి అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా రోజుల వరకు మీ గృహములో బస చేశారు కదా! మరి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మిక్కిలి ఇష్టమైన భోజనం ఏమిటి? అని హజ్రత్ ఉమ్మే అయ్యూబ్‌ను అడిగి తెలుసుకోగా వారు " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ రోజు కూడ ఒక ప్రత్యేక వంటకంను వండి పంపించగలరని ఆదేశించలేదు. మేము కూడ ఏలాంటి ప్రత్యేక వంటకాలు చేయలేదు. పైగా హుజూర్ (స) సన్నిధికి భోజనం పంపినప్పుడు హుజూర్ (స) ఆ వంటకాలలో లోపాలు చూపినట్లుగా మేము ఎన్నడు చూడలేదు" అని సమాధానమిచ్చిరి. మరల వీరిట్లనిరి. హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) నాతో ఇట్లనిరి. ఒకరోజు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో భోజనంతో నిండి ఉన్న పళ్ళేమును పంపినారు. అందులో షోరబతో కూడిన ఒక వంటకం గలదు. హుజూర్ (స) ఆ షోరబను తృప్తిగా త్రాగిరి. హుజూర్ (స) అలా అంత తృప్తిగా ఆ షోరబను త్రాగడంను నేను ఎన్నడు చూడలేదు. ఆ తరువాత మేము కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఆ వంటకాన్ని వండి పంపించేవారము. హుజూర్ (స) ఫలాన వంటలు వండించి పంపించండి అని ఏనాడు మమ్ము కోరలేదు. ఏ రోజు వంటలు బాగాలేవని అనలేదు. హుజూర్ (స) కు పంపిన భోజనాన్ని ఇష్టపడేవారు, ఇష్టముగా భుజించేవారు, ఆ తరువాత అనుచరులు స్వయముగా హుజూర్ (స) కు ఏ భోజనం ఇష్టమో తెలుసుకునేవారు ఆ భోజనాన్ని వండి పంపించేవారు. మరల వారు ఇట్లనిరి. మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు హరీస్‌ను వండి పంపేవారము. ఈ వంటకం మాంసం మరియు గోదమలతో వండుతారు. హుజూర్ (స) ఇష్టమని తెలుసుకొని అనుచరులు ఈ వంటకాన్ని కూడ వండేవారు. రాత్రివేళ భోజన సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఐదుగురు నుండి పదహారు మంది అనుచరులు తోడుగా ఉండేవారు. ఆ సంఖ్య భోజనంను బట్టి ఉండేది. (సబీలుల్ హుదా వర్రిషాద్ సంబీపఖుఓటటి 3, పుట 275, 279 అల్ బాబు స్సాదిసు ఫి ఖదుమా సల్లల్లాహు అలైహి వసల్లం బాతినుల్ మదీనా ....... దారుల్ కుతబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993).(లుఘతుల్ హదీస్ సంపుటి 4, పుట 572, ప్రచురణ అలీ ఆసిఫ్ ప్రింటర్స్ లాహోర్ 2005)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) ఇంట్లో బస చేసిన రోజులను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు ఇలా వ్రాసిరి: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి గృహములో 7 నెలల వరకు బసి చేసిరి. కాని ఇబ్నే ఇస్‌హాఖ్ ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 2వ సంవత్సరం సఫర్ నెల వరకు వారి గృహములోనే బస చేసినట్లు పేర్కొన్నారు. అనగా మస్జిద్ నబ్వీ మరియు మస్జిద్ చుట్టు గల గృహాలు పూర్తిగా నిర్మాణం అయ్యేవరకు అక్కడే ఉన్నారు. హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) హుజూర్ (స) గారికి భోజనం పంపేవారు. మిగిలి వచ్చిన భోజనంను హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) స్వయముగా భుజించేవారు. అభిమానం, అప్యాయతల వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భుజించిన చోటు నుండే భుజించేవారు. ఇతర అనుచరులు కూడ సాధారణముగా హుజూర్ (స) కు భోజనం పంపేవారు. వారిలో ఖజ్‌రజ్ తెగకు చెందిన ఒక సంపన్న అనుచరుడైన సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) పేరుకు చరిత్రలో ఎంతో ప్రత్యేకముగా గలదు. (సీరత్ ఖాతమున్న బియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 268, మిర్జా బషీర్ అహ్మద్ (రజి).

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్! మీరు మా ఇంటికి రండి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅద్‌తో కలిసి వారి ఇంటికి వెళ్ళిరి. హజ్రత్ అసద్ (రజి) ఖర్జూర ఫలములు మరియు నువ్వులతో పాటు హుజూర్ (స) కొరకు పాలను తీసుకొచ్చిరి. హుజూర్ (స) వాటిని ఆరగించి, ఆ పాలను సేవించిరి. (సబీలుల్ హుదా వర్రషీద్, సంపుటి 7, పుట 200, నాలుగవ బాగం, ఫి అకల సల్లల్లాహు అలైహి వసల్లం .... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

ఖైస్ బిన్ సఅద్ (రజి) సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) గారి కుమారులు.

వారిట్లు తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంమా మంచి చెడులను అడిగి తెలుసుకోవడం కోసం ఒకసారి మా ఇంటికి వచ్చిరి. హుజూర్ (స) నెమ్మదిగా అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర ఖాతుహు అని తెల్పిరి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కుటుంబీకులకు సలాం తెల్పిరి. మరల ఖైస్ ఇట్లు తెలిపెను. మా తండ్రి సఅద్ (రజి) నెమ్మదిగా సమాధాన మిచ్చెను. అందుకునేను నా తండ్రి సఅద్‌తో మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇంట్లోకి రావడం కోసం అనుమతించరా? అని అడిగాను. అందుకు తండ్రిగారైన సఅద్ తన కుమారిడితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మనపై ఎక్కువ సలాంలు తెలుపనివ్వుము అని సమాధాన మిచ్చెను. ఇంతలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన సలాంలకు సమాధానం రానందున హుజూర్ (స) తిరిగి వెళ్ళిపోవుచుండిరి. అనగా సఅద్ (రజి) తెల్పిన ప్రకారం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా సలాంలు తెల్పిరి. కాని హుజూర్ (స) పదే పదే సలాంలు తెల్పినచో మన గృహములో అధిక శుభములు కల్గునని భావించి నేను నెమ్మదిగా సమాధాన మిచ్చాను. మొత్తానికి మరల వారిట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి సలాంలు తెల్పినప్పుడు ఇంట్లో నుండి ఎలాంటి సమాధానం రానందున తిరిగి వెళ్ళిపోవుచుండగా సఅద్ (రజి) హుజూర్ (స) వెనుకాలే పరుగెత్తి " ఓ రసూలుల్లాహ్ ! నేను మీ సలాంలను విన్నాను, కాని మీరు మాపై అధిక సలాంలు చేసినచో మాకు అధిక శుభములు లభించునని భావించి నేను నెమ్మదిగా ప్రతిసలాంలు చేశాను " అని విన్నవించుకొనిరి. అందుకు హుజూర్ (స) సఅద్ (రజి) వెంట వారి ఇంటికి వెళ్ళిరి. సఅద్ (రజి) ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కాళ్ళు చేతులు, ముఖమును కడుకొమ్మని కోరగా, హుజూర్ (స) కడుకొనిరి. ఆ తరువాత సఅద్ (రజి) జాఫ్రాన్ లేదా వర్స్ తో తయారు చేసిన వస్త్రమును హుజూర్ (స) కు అందించిరి. యమన్ దేశంలో పసుపు మరియు బంగారము వర్ణమును తలపించు మొక్కలను సాగుచేసి వాటి నుండి వస్త్రాలను తయారు చేస్తారు. కావున ఆ వస్త్రాలలో నుండే ఒక వస్త్రమును హుజూర్ (స)కు అందించడం జరిగింది. హుజూర్ (స) ఆ వస్త్రముతో తుడుచుకొనిరి. ఆ తరువాత రసూలుల్లాహ్ అలైహి వసల్లం తమ చేతులను పైకి ఎత్తి "ఓ అల్లాహ్! నీ దురూద్‌ను, నీ కరుణను సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) వారసులపై కురిపించుము" అని దుఆ చేసిరి. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 2, పుట 441-442, .. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (ఉమ్దతుల్ ఖారి షరహ్ సహి బుఖారి సంపుటి 2, పుట 222, కితాబుల్ ఇల్మ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

ఈ కథనమునే హజ్రత్ అనస్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఒక సారి హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్(రజి) ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి వచ్చి వారి ఇంట్లోకి ప్రవేశించుటకు అనుమతి కొరకై అస్సలాము అలైకుమ్ అనిరి. హజ్రత్ సాద్ నెమ్మదిగా వఅలైకుముస్సలాం వరహ్మతుల్లాహ్ అనిరి. కాని అది నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు వినిపించలేదు. కావున నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు సలాం చేసిరి. హజ్రత్ సాద్ కూడ మూడు సార్లు సమాధానమిచ్చిరి. కాని అది నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు వినిపించలేదు. కావున నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వెళ్ళసాగిరి. హజ్రత్ సాద్(రజి) వారిని వెంబడించి " ఓ దైవ ప్రవక్తా! నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! మీరు ఎన్ని సార్లు సలాం చేశారో అన్ని సార్లు నేను మీకు సమాధాన మిచ్చాను. కాని మీకు వినబడలేదు. మీ వరకు నా సమాధానం చేరలేదు. మీరు చేసే శాంతి ఆశీస్సుల ప్రార్థనను నేను అధికంగా పొందదలచితిని" అని వేడుకొనిరి. అనంతరం నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను వారు తమ ఇంటికి తీసుకొచ్చి, కిశ్‌మిష్‌ను అందించిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని తిని ఇట్లు దుఆ చేసిరి. మీ ఆహారము పుణ్యులు తినుచుందురు గాక! మీ కొరకు దేవదూతలు శాంతి ప్రార్థనలు చేయుదురు గాక! ఉపవాసకులు మీ వద్ద భుజింతురు గాక! (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 4, పుట 356-357, అనస్ బిన్ మాలిక్ హదీస్ 12433, ప్రచురణ ఆలిముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998).

అల్లామా ఇబ్నె సీరీన్ ఇట్లనిరి. అహ్లె సుఫ్ఫ సాయంత్రము పూట భోజనము చేస్తున్నప్పుడు కొందరు ఒక్కొక్కరిని లేదా ఇద్దరిద్దరిని తమ వెంట తీసుకెళ్ళే వారు. కాని హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ 80 మందిని తమ వెంట తీసుకెళ్ళి భోజనము వడ్డించేవారు. (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ, సంపుటి 3, పుట 56, సఅద్ బిన్ ఉబాదహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

అనగా అనేక సార్లు ఇలానే జరుగేది. కాని అహ్లె సుఫ్ఫ కొన్ని సార్లు ఆకలితోనే పడుకునేవారని కూడ కొన్ని కథనాలు మనకు లభించును. మొత్తానికి అనుచరులు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సామీప్యంలో ఉండే నిరుపేద సహచరులను పట్ల చాలా శ్రద్ధను కనబర్చేవారు. వారిలో అందరి కన్న ఎక్కువగా హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) శ్రద్ధ తీసుకునేవారు.

ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చిన ఒక సంవత్సరం తర్వాత సఫర్ నెలలో అబ్వా యుద్ధము కొరకు బయలు దేరిరి. అబ్వా మదీనా నుండి మక్కా ప్రధాన రహదారిలో జుహ్ఫా నుండి 23 మైళ్ళ దూరాన యున్నది. ఇక్కడ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తల్లి ఆమినా గారి సమాధి గలదు. ఈ సందర్భమున ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌ను తమ బదులు అమీర్‌గా నియమించిరి. ఆ యుద్ధములో హుజూర్ (స) తెల్లని పతాకమును చేత పట్టుకొనిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 5, .... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)(ఇట్లస్ సీరతున్నబి సల్లెల్లాహు అలైహి వసల్లం పుట 84, ప్రచురణ దారుస్సలాము హిజ్రి 1424)

అబ్వా యుద్ధమునకు విదాన్ యుద్ధమని మరొక పేరు గలదు. విదాన్ యుద్ధమును ప్రస్తావిస్తు హజ్రత్ సాహిబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇట్లు ప్రస్తావించిరి.

"ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని సార్లు స్వయముగా అనుచరులను వెంట తీసుకొని యుద్ధానికి బయలుదేరేవారు, మరికొన్ని సార్లు ఒక అనుచరుడిని అమీర్‌గా నియమించి వారి ఆధ్వర్యంలో సైన్యాన్ని పంపేవారు." చరిత్రకారులు ఈ రెండు రకాల విధానాలకు రెండు పేర్లను పెట్టడం జరిగింది. కావున ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా పాల్గొన్న యుద్ధమును చరిత్రకారులు ఘజ్వా అని నామకరణం చేసిరి. అదే విధముగా ఆఁ హజ్రత్ సల్లెల్లాహు అలైహి వసల్లం గాకుండా మరొక అనుచరుడిని నాయకుడిగా లేదా అమీర్‌గా నియమించి వారి ఆధ్వర్యంలో చేపట్టిన యుద్ధాలకు సరియ్యా లేదా బఅస అని నామకరణం చేసిరి. ఇక్కడ గుర్తుంచుకోవలసిన ముఖ్యవిషయమేమనగా ఈ రెండింటిలో కేవలం ఖడ్గపు యుద్ధమునకు బయలుదేరాలనే ప్రత్యేక సంకల్ప నిబంధన ఏ మాత్రం లేదు. "వారు ఖడ్గపు యుద్ధము చేయాలనే సంకల్పంతో బయలుదేరవలసిన అవసరం ఏ మాత్రం లేదు." యుద్ధ సంకల్పంతో హుజూర్ (స) చేసిన ప్రతి ప్రయాణము అక్కడ ప్రత్యేకించి యుద్ధం జరగక పోయినను ఆ ప్రయాణమును ఘజ్వా అనియే అందురు. అదే విధముగా హుజూర్ (స) ఆదేశముతో బయలు దేరిన ప్రతి సైనిక ప్రయాణం అక్కడ ప్రత్యేకించి యుద్ధం జరగక పోయినను దానిని సరియ్యా లేదా బఅస్ అనే అంటారు. కాని కొందరు వ్యక్తులు ప్రతి ఘజ్వాను, ప్రతి సరియ్యను యుద్ధముగానే భావిస్తుంటారు. ఇలా భావించడం సరికాదు.

హిజ్రి రెండవ సంవత్సరము సఫర్ మాసంలో ఖడ్గపు జిహాద్‌కు అనుమతి లభించినదనే విషయాన్నే ముందే ప్రస్తావించడం జరిగింది. ఈ విషయంను గత జుమా ప్రసంగాలలో కూడ తెలుపడం జరిగింది. "ఒకవైపు ఖురైష్‌లు రక్తపాతం సృష్టించాలనే సంకల్పంతో భయంకరమైన వ్యూహ్యాలు రచిస్తున్నందున వారి నుండి ముసల్మానులను రక్షించుకోవడం కోసం శీఘ్రగతిలో ఒక నిర్ణయం తీసుకోవలసి యుండెను. అందుకోసమే హుజూర్ (స) ఆ మాసంలోనే ముహాజిర్లతో కూడిన ఒక బృందాన్ని తమ వెంట తీసుకొని అల్లాహ్‌తో దుఆలు చేస్తూ మదీనా నుండి బయలుదేరినారు. ప్రయాణం ప్రారంభించక ముందే హుజూర్ (స) హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి)ను మదీనాకు అమీర్‌గా నియమించిరి. అపై మదీనా నుండి దక్షిణ దిశలోని పశ్చిమం వైపు ఉన్నటు వంటి మక్కా మార్గములో ప్రయాణించసాగిరి. అలా చివరికి వద్దాన్ ప్రాంతానికి చేరుకొనిరి." ఈ విషయంను కూడ గతంలోనే ప్రస్తావించడం జరిగింది. "ఈ ప్రాంతములో బనూ జమ్రా తెగకు చెందిన వారు నివాసముండేవారు. ఈ తెగవారు వాస్తవానికి బనూ కనాన తెగలోని ఒక భాగము వారే. అలా వీరు ఒక విధముగా ఖురైష్‌ల పిన్నాన సంతానమునకు చెందినవారన బడుదురు. ఈ ప్రాంతానికి చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ జమ్రా తెగ నాయకుడితో సంప్రదింపులు జరుపగా, పరస్పర అంగీకారముతో ఒక ఒప్పందమును కుదుర్చుకోవడం జరిగింది. ఆ

ఒప్పందమేమనగా, బనూ జమ్రాతెగవారు ముసల్మానులతో మిత్ర పక్షముగా వ్యవహరించెదరు. ముసల్మానులకు వ్యతిరేకముగా వారి ఏ శత్రువుకు కూడ ఎలాంటి సహాయము చేయరాదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అనగా " బనూ జమ్రా" ను ముసల్మానుల సహాయం కొరకు రమ్మని పిలువగా వారు వెంటనే వచ్చెదరు. మరోవైపు హుజూర్ (స) ముసల్మానుల తరపున ముసల్మానులందరు బనూ జమ్రా వారితో స్నేహపూర్వకముగా వ్యవహరించెదరు, అవసరం వచ్చినప్పుడు వారికి అన్ని విధాలుగా సహాయంను అందించెదరు అని అంగీకరించడం జరిగింది. ఈ ఒప్పందమును వ్రాసుకొని, ఇరు పక్షకులు ఆ ఒప్పందపై సంతకాలు కూడ చేసిరి. ఆ తరువాత 15 రోజుల తరువాత ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి మదీనాకు చేరుకొనిరి. ఘజ్వాయే వద్దాన్‌కు ఘజ్వాయే అబ్వా అనే మరో పేరు కూడ గలదు. ఎందుకనగా వద్దాన్ ప్రాంతము ప్రక్కనే అబ్వా అనే మరొక నగరం గలదు. ఈ నగరంలోనే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తల్లి గారు మృతి చెందిరి. చరిత్రకారులు ఇలా వ్రాసారు. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బనూ జమ్రాతో పాటు ఖురైష్‌లను గూర్చి అనుమానంగా ఉండెను. అనగా ఖురైష్‌లు రక్తపాతం సృష్టించాలని చేయుచున్న ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతోనే బనూ జమ్రా వారితో సంప్రదింపులు చేసుకోవడం జరిగింది. ఈ సంప్రదింపుల ద్వారా ఖురైష్‌లు వ్యాపార బృందాలుగా ప్రయాణం చేస్తూ అన్య ప్రజలలో ముసల్మానులకు వ్యతిరేకముగా చేపట్టుచున్న వారి విషపూరిత మరియు భయంకర చర్యలకు ప్రతిచర్యలను తయారు చేసుకోవలసి యుండెను." ఖురైష్‌లు ఇతర తెగల వారికి ముసల్మానులను గూర్చి చెడుగా చెప్పేవారు. " ఆ కారణంగా ముసల్మానుల పరిస్థితి ఆ కాలంలో చాలా దయ నీయముగా ఉండేది. " (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 327-328, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి).)

హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) బదర్ యుద్ధంలో పాల్గొను విషయంను గూర్చి రెండు రకాల కథనాలు గలవు. వాఖ్డి, మదీబి మరియు ఇబ్నే కల్బిగార్ల దృష్టిలో వీరు బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. కాని ఇబ్నే ఇస్‌హాఖ్, ఇబ్నే ఉఖ్బా మరియు ఇబ్నే సఅద్ దృష్టిలో వీరు బదర్ యుద్ధంలో పాల్గొనలేదు.

మొత్తానికి ఈ విషయాన్ని గూర్చి అత్తబుకాతుల్ కుబ్రాలో ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) బదర్ యుద్ధములో పాల్గొనలేదు. వారు ప్రయాణానికి సిద్ధమవుచుండిరి. అన్సార్‌ల గృహాలకు వెళ్ళి వారిని కూడ యుద్దానికి సిద్ధం చేయుచుండిరి. అలా సిద్ధము చేయుచున్న సమయంలో వారిని కుక్క కరిసింది. అందువలన వారు బదర్ యుద్ధంలో పాల్గొనలేక పోయారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " వాస్తవానికి సఅద్ బిన్ ఉబాదహ్ యుద్ధములోపాల్గొనలేక పోయినప్పటికి వారి మనస్సులో పాల్గొనాలనే కుతూహలం ఉండెను" అని తెల్పుచూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) కు బదర్ యుద్ధ సంపద నుండి భాగమునిచ్చిరి. అలా హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఉహద్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. (అల్ ఇస్తియాబ్ సంపుటి 2, పుట 594, ... దారుల్ జీల్ బెహ్‌రూత్ 1992), (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 461, ... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).(సీరతుస్సహాబ సంపుటి 3, పుట 377, ... దారుల్ ఇషాఅత్ కరాచి, 2004)

మరో కథనములో ఇట్లు గలదు. అన్సార్ పతాకము బదర్ యుద్ధము సందర్భమున హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ వద్ద వుండెను. ఇది ముస్తద్రిక్ కు చెందిన కథనము. (అల్ ముస్తద్రిక్ అలా సహిహైన్, సంపుటి 3, పుట 282, ... హదీస్ 5096, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

బదర్ యుద్ధము కొరకు బయలు దేరునప్పుడు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ అజబ్ నామ ఖడ్గము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కానుకగా అందించిరి. ఆ ఖడ్గముతోనే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధములో పాల్గొనిరి. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పుట 24, ఘజ్వయే బదరుల్ కుబ్రా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993).

హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక గాడిదను కూడ బహుకరించిరి. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 7, పుట 406, ఘజ్వయే బదరుల్ కుబ్రా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993).

నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఏడు రక్షణ కవచము లుండేవి. వాటిలోని ఒక దాని పేరు జాతుల్ ఫజూల్. ఆ కవచము పొడువుగా ఉన్నందున దానికి ఆ పేరు వచ్చింది. దీనిని కూడ హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్(రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు బదర్ యుద్ధమునకు వెళ్ళుటకు ముందే పంపించిరి. ఈ కవచము ఇనుముతో చేయబడింది. ఈ రక్షణ కవచమునే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూషామ్ యూదుని వద్ద 30 సాఅ జొన్నలకు బదులుగా ఒక సంవత్సరం వరకు తాకట్టు పెట్టిరి. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 7, పుట 368, ఘజ్వయే బదరుల్ కుబ్రా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993).

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం జెండా హజ్రత్ అలీ వద్ద వుండేది. అన్సార్ జెండా హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ వద్ద వుండేది. యుద్ధము తీవ్ర రూపం దాల్చినప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్ పతాకము వద్ద వుండేవారు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 1, పుట 917, హదీస్ 3486, ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998).

అనగా శత్రువులు ఎక్కువగా అన్సార్‌లపై దృష్టి సారించేవారు. ఎందుకనగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అన్సార్‌లు సహకరిస్తున్నారు కావున.

హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి)ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గాడిదపై స్వారి అయిరి. ఆ గాడిదపై ఫదక్‌తో తయారు చేసిన మందపాటి వస్త్రము ఉండెను. హుజూర్ (స) హజ్రత్ ఉసామా బిన్ జైద్(రజి)ను తమ వెనుకాల కూర్చొబెట్టుకొనిరి. ఆ రోజులలో హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) చాలా అనారోగ్యముగా ఉన్నందు వలన బనూ హారస్ బిన్ ఖజ్‌రజ్ వీధిలో నివాసం ఉంటున్న హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌ను పరామర్శించుటకు బయలు దేరిరి. ఇది బదర్ యుద్ధము కన్న ముందు జరిగిన సంఘటన. హజ్రత్ ఉసామా (రజి) మరల ఇట్లు తెల్పిరి. హుజూర్ (స) ప్రయాణం చేస్తూ అప్పటి వరకు ఇస్లాంలో చేరని అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ వున్నటువంటి సమావేశము సమీపము నుండి హుజూర్ (స) వెళ్ళసాగిరి. ఈ ఘటణలోనే అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అమర్యాదగా వ్యవహరించెను. మొత్తానికి హుజూర్ (స) ఆ గాడిదపై కూర్చొని వెళ్ళుచుండగా దుమ్ము ధూళి అక్కడ దగ్గరిలో కూర్చున్న వారిపై పడసాగెను. బహుశా వారు మార్గపు అంచున కూర్చొని ఉండవచ్చును. అందుకే అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ తమ దుప్పటితో తన ముక్కు మూసుకొనుచూ "మాపై దుమ్ము లేపకుము. " అని అనెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అస్సలాము అలైకుమ్ తెలిపి, అక్కడే నిలుచుండిరి. అతడు ఆ మాట అనగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గాడిదను నిలిపి, వారికి అస్సలాము అలైకుం తెల్పి తమ గాడిద నుండి క్రిందికి దిగిరి. హుజూర్ (స) అక్కడున్న వారిని అల్లాహ్ తఆలా వైపునకు ఆహ్వానించిరి. వారికి పవిత్ర ఖుర్‌ఆన్ చదివి వినిపించిరి. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఓ మానవుడా! నీవు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

హజ్రత్ అమీరుల్ మోమినీన్

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

వినిపించిన దాని కంటే ఉత్తమమైన వాక్యము మరొకటి లేదా?. ఒకవేళ నీవు వినిపించినదే సత్యమైనచో ఇలా మా సమావేశాలకు వచ్చి మమ్ములను ఇబ్బంది పెట్టకుము. మా సమావేశాల వద్దకు వచ్చి ఇలా ప్రత్యేక వినిపించవలసిన అసరమేమి లేదు. సంక్షిప్తముగా గతంలో కూడ నేను ఈ సంఘటనను గూర్చి వివరించాను. మీరు మీ నివాసమునకు తిరిగి వెళ్ళుము, మీ వద్దకు వచ్చిన వారికి దీనిని వినిపించుమని అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ అనెను. ఆ సమయంలో అక్కడ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ కూడ ఉండిరి. ఇస్లాంను స్వీకరించిరి, అనుచరులలో ఒకరుగా ఉండిరి. ఇది విని "ఓ దైవ ప్రవక్తా! మీరు మా సమావేశాలకు రండి. వచ్చి మాకు చదివి వినిపించండి. మాకు ఇలాంటి విషయాలు వినడం చాలా ఇష్టం అని తెల్పిరి. అప్పుడు ముస్లిములు, అన్యారాధకులు, యూదులు పరస్పరం కలహించుకొనిరి. ఒకరు మరొకరిపై దాడి చేసే పరిస్థితి ఏర్పడుచుండెను. కాని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని శాంతింప జేసిరి. అలా వారు చివరికి శాంతించిరి. అనంతరం నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ వాహనంపై కూర్చొని హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ వద్దకు చేరుకొనిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఓ సఅద్! అబూ హబ్బాబ్ అన్నటువంటి మాటలను నీవు విన్నావా? అని అడిగిరి. అనగా హుజూర్ (స) అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ను గూర్చి అనిరి. అతడు నన్ను ఈ విధముగా అన్నాడని వారికి జరిగినదంతా వివరించిరి. అందుకు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్తా! మీరు అతనిని క్షమించండి. అతనిని మన్నించండి. మీపై గ్రంథమును అవతరింపజేసిన ఆ దైవంపై ప్రమాణం! మీపై అవతరింప జేసిన సత్యాన్ని నేడు అతడు మా వద్దకు తీసుకవచ్చాడు. ఈ నగర ప్రజలు అతనిని అనగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్‌ను తమ నాయకునిగా ఎన్నుకొని, నాయకత్వ కిరీటంను, తలపాగడను అతనికి బహుకరించాలని నిర్ణయించుకొనిరి. కాని అల్లాహ్ తఆలా మీపై అవతరింపజేసిన సత్యం వలన ఈ విషయమును అంగీకరించనందుకు అతడు అసూయతో మండిపోయెను. అందుకే మీతో అతడిట్లు ప్రవర్తించెను. అనగా అతడు నాయకుడిగా చలామణి అవుతానని భావించుకొనెను. కాని మీరు రావడం వలన అతని నాయకత్వం అతని నుండి చేజారి పోయింది. ఫలితముగా అతనిలో అసూయ పెరిగి పోయింది. అందుకే మీరంటే అతనికి కోపం. అందుకే అతడు మిమ్ములను చూసి అలా మాట్లాడినాడు అని తెల్పిరి. ఇది విని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని మన్నించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు అన్యారాధకులు, ఇతర మతస్థులతో అల్లాహ్ తాలా ఆదేశానుసారం దయాగుణముతో వ్యవహరించేవారు. వారు పెట్టే బాధలకు సహనము పాటించేవారు. అల్లాహ్ తాలా ఈ విషయమును ఇలా తెలిపెను.

لَتُبْلَوُنَّ فِيْٓ اَمْوَالِكُمْ وَاَنْفُسِكُمْ وَلَتَسْمَعُنَّ مِنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ مِنْ قَبْلِكُمْ
وَمِنَ الَّذِيْنَ اَشْرَكُوْٓا اَذًى كَثِيْرًا ۭ وَاِنْ تَصْبِرُوْا وَتَتَّقُوْا فَاِنَّ ذٰلِكَ مِنْ عَزْمِ الْاُمُوْرِ

అనగా: తప్పక మీరు మీ సంపత్తి, మీ వ్యక్తిత్వమును గూర్చి పరీక్షించ బడుదురు. మీ కంటే పూర్వము గ్రంథము నొసంగబడిన వారు, ఇతరులను అల్లాహ్‌తో సమానులుగా చేసుకొనిన వారు మీ మనస్సును గాయపడినట్లు పలుకగా మీరు వినవలసి వచ్చును. మీరు సహనమును పూని ధర్మ బద్ధముగా వ్యవహరించినచో నిజముగా ఇది ధృఢ నిశ్చయమే అగును. (ఆలే ఇమ్రాన్: 187).

وَدَّ كَثِيْرٌ مِّنْ أَهْلِ الْكِتَابِ لَوْ يَرُدُّوْنَكُمْ مِّنْ بَعْدِ إِيْمَانِكُمْ كُفَّارًا حَسَدًا مِّنْ عِنْدِ
أَنْفُسِهِمْ مِّنْ بَعْدِ مَا تَبَيَّنَ لَهُمُ الْحَقُّ فَاعْفُوْا وَاصْفَحُوْا حَتّٰى يَأْتِيَ اللّٰهُ بِأَمْرِهٖ إِنَّ اللّٰهَ عَلٰى كُلِّ
شَيْءٍ قَدِيْرٌ

మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను:

అనగా గ్రంథము గల వారిలో పలువురు విశ్వాసము బలపడిన తరువాత, సత్యము పూర్తిగా తెలిసిన తరువాత, వారి హృదయముల నుండే ఉబికిన ఈర్ష్య వలన మిమ్ములను తిరిగి అవిశ్వాసులుగా మార్చివేయ దలచుదురు. అల్లాహ్ మీకు ఆజ్ఞను ప్రదానము చేయునంత వరకు మీరు వారితో దూరముగా నుండుడు. వారిని క్షమించుడు. నిశ్చయముగా తానను కున్న దంతయు సాధించగల సర్వశక్తి మంతుడు అల్లాహ్. (బఖ్రహ్: 110).

అల్లాహ్ తాలా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆదేశించినట్లుగా నబీయేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం కూడ క్షమించి వేయుటకే ప్రాధాన్యత నివ్వసాగిరి. చివరికి అల్లాహ్ వారికి అనుమతినిచ్చెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లెల్లాహు అలైహి వసల్లం బదర్ ప్రాంతములో వారిని అనగా అవిశ్వాసులను ఎదురించిరి. అల్లాహ్ తాలా ఆ యుద్ధంలో అవిశ్వాసుల , ఖురైష్‌ల గొప్ప గొప్ప నాయకులను నేలకొరిగించెను. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ మరియు అతని అన్యారాధ, విగ్రహారాధన మిత్రులు ఈ పరంపర వైభవమును చాటుచున్నదని కొనియాడసాగిరి. అవిశ్వాసుల ఓటమిని చూసిన తరువాత వారికి నమ్మకం కుదిరింది. అప్పుడు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇస్లాంపై స్థిరముగా ఉంటామని బైఅత్ చేసి ముస్లిములైనారు. (సహి బుఖారి, కితాబు తఫ్సీర్, తఫ్సీర్ ఆలే ఇమ్రాన్, హదీస్ 4566)

బదర్ యుద్ధము సందర్భమున నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో సలహా అడిగినప్పుడు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఇట్లనిరి. ఆ సలహాను గూర్చి మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. అబూసుఫ్యాన్ వస్తున్నట్లుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే హుజూర్ (స) సలహా తీసుకోసాగిరి. కథకుడు మరల ఇట్లనిరి. హజ్రత్ అబూబకర్ (రజి) ముందుగా సంభాషించెను. హుజూర్ (స) వారి సలహా వైపు శ్రద్ధ చూపకుండిరి. ఆ తరువాత హజ్రత్ ఉమర్ (రజి) సలహా ఇవ్వసాగిరి. హుజూర్ (స) వారి సలహా వైపు కూడ శ్రద్ధను చూపకుండిరి. ఆ తరువాత సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) నిలబడి ప్రసంగించ సాగిరి. ఓ దైవ ప్రవక్తా! మీరు మమ్ములను అభిప్రాయమడుగుచున్నట్లున్నారు. ఎవరి హస్తములో నా ప్రాణమున్నదో ఆ ఉనికి ప్రమాణముగా చెప్పుచున్నాను. సముద్రములో గుర్రములను వేయమని మీరు ఆదేశించినచో మేము అలాగే వేయుదుము. కథకుడిట్లు తెలిపెను. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను వెంట తీసుకొని బదర్ ప్రాంతమునకు చేరుకొనిరి. అక్కడ ఖురైష్‌లకు మంచినీరు ఏర్పాటు చేసేవారు అక్కడికి వచ్చిరి. వారిలో బనూ నజ్జార్‌కు చెందిన ఒక యువకుడు కూడ ఉండెను. వారు అనగా ముసల్మానులు ఆ యువకుడిని పట్టుకొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఆ యువకుడిని అబూసుఫ్యాన్ మరియు అతని మిత్రులను గూర్చి ప్రశ్నించసాగిరి. ఎందుకనగా ముందుగా అబూసుఫ్యాన్ ఒక పెద్ద సైన్యంతో లేదా తమ జాతి వారందరితో వస్తున్నారనే వార్తయే అందినది. మొత్తానికి ఆ యువకుడిని అబూసుఫ్యాన్ మరియు వారి మిత్రులను గూర్చి ప్రశ్నించసాగిరి. అందుకు ఆ యువకుడు నాకు అబూ సుఫ్యాన్‌ను గూర్చి ఎలాంటి సమాచారం తెలియదని, కాని అబూజహల్, ఉత్బా, షుఅయిబా, ఉమయ్యా బిన్ ఖలఫ్ ఇక్కడే ఉన్నారని సమాధాన మిచ్చెను. అబూజహల్, ఉత్బా, షుఅయిబా, ఉమయ్యా బిన్ ఖలఫ్ మొ॥ వారు మాత్రం ఇక్కడే ఉన్నారని తెలిపెను. అతడు ఈ సమాధానం ఇవ్వగా అనుచరులు అతనిని కొట్టసాగెను. అప్పుడు ఆ యువకుడు సరే నేను చెబుతాను, అబూసుఫ్యాన్ కూడ అక్కడే ఉన్నాడని అనెను. అందుకు అనుచరులు ఆ యువకుడిని వదిలి పెట్టి, మళ్ళీ ప్రశ్నించగా అతడు మళ్ళీ నాకు అబూ సుఫ్యాన్ ఎక్కడ ఉన్నడో తెలియదని, కాని అబూ జహల్, ఉత్బా, షుఅయిబా,


| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

ఉమయ్య బిన్ ఖలఫ్ ఇక్కడే ఉన్నారని సమాధానమిచ్చెను. అనగా ఇక్కడికి బదర్ ప్రాంతానికి వచ్చినటు వంటి సైన్యంలో లేదా బృందములో ఫలాన ఫలాన వ్యక్తులు ఉన్నారు కాని అబూసుఫ్యాన్ మాత్రం వారిలో లేడని చెప్పెను. అందుకు అనుచరులు మరల ఆ యువకుడిని కొట్టసాగెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో నమాజ్ సల్పుచుండిరి. హుజూర్ (స) ఆ యువకుని పరిస్థితిని చూసి నమాజ్‌ను త్వరగా ముగించిరి. ఆపై ఇట్లనిరి. నా ప్రాణాలు ఉన్నటు వంటి దైవం సాక్షిగా చెబుతున్నాను. అతడు మీకు నిజాన్ని తెల్పినప్పుడు మీరు అతనిని కొట్టుచున్నారు, అతడు అబద్ధము చెప్పినప్పుడు మీరు అతనిని వదిలివేస్తున్నారు. కథకుడు ఇట్లు తెలిపెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో ఇట్లనిరి. ఈ యువకుడు నిజమే పలుకుచున్నాడు. మరల ఇట్లనిరి. ఇక్కడ ఫలాన వ్యక్తి హతమైపోవును, అనగా శత్రువుల పేర్లు తెలుపడం జరిగింది. ఇది బదర్ మైదానం, ఇక్కడ ఫలాన శత్రువు, అక్కడ ఫలాన శత్రువు మరణించును అని తెలుపసాగిరి. మరల కథకుడు ఇట్లు ఉల్లేఖించిరి. బదర్ యుద్ధము సందర్భమున హుజూర్ సల్లం శత్రువుల పేర్లు చెప్పుతు శత్రువులు ప్రాణాలు విడిచే స్థలము చూపిరి. హుజూర్ (స) తమ హస్తమును భూమిపై పెట్టి ఇక్కడిక్కడ అని చెప్పేవారు. కథకుని ప్రకారము వారిలోని ఒక్కడు కూడ అటు ఇటు పడలేదు. ఎక్కడైతే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ హస్తముల ద్వారా చోటును చూపారో అక్కడే శత్రువులు పడిపోయారు. (సహి ముస్లిం కితాబుల్ జిహాద్, హదీస్ 1779, (ఫరంగ్ సీరత్ పుట 57, జవార్ అకాడమి, కరాచి, 2003).

ఉహద్ యుద్ధము కంటే ముందు ఒక రోజు శుక్రవారము సాయంత్రమున హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ ఉసైద్ బిన్ హజీర్, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఆయుధములు ధరించి మస్జిద్ నబ్వీలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తలుపు వద్ద ఉదయం వరకు పహారా ఇచ్చిరి. ఉహద్ యుద్ధము కొరకు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలు దేరుటకు తమ గుర్రముపై స్వారి అయ్యి, భుజానికి విల్లును తగిలించుకొని, భర్చిని చేత పట్టుకొని భయలు దేరగా, హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ హుజూర్ (స) ముందు పరుగెత్తసాగిరి. ఈ ఇద్దరు అనుచరులు రక్షణ కవచమును ధరించి యుండిరి. మిగిలిన వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుకాల ప్రయాణించ సాగిరి. ( అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 2, పుట 28-30, ఘజ్వతుర్రసూలుల్లాహ్ ఉహద్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఉహద్ యుద్ధ స్థితిగతులను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెల్పిరి:

" హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల ఒక గొప్ప సైన్యాన్ని వెంట తీసుకొని అసర్ నమాజ్ తరువాత మదీనా నుండి బయలు దేరిరి.

ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన నాయకులు సఅద్ బిన్ ముఅజ్ (రజి) మరియు సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గుర్రము ముందు నెమ్మదిగా పరుగెత్తేవారు. మిగిలిన అనుచరులు హుజూర్ (స) కుడి, ఎడమలు, వెనుకాల నుండి అనుసరించ సాగిరి. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 486).

ఉహద్ యుద్ధము సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నిలకడగా వున్న అనుచరులలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ కూడ ఒకరు. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పుట 197, జికర్ సిబాతు రసూలుల్లాహ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధము నుండి తిరిగి వచ్చి తమ గుర్రము నుండి క్రిందికి దిగి, హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ సహారా తీసుకొని గృహములోకి ప్రవేశించిరి. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పుట 229, జికర్ సిబాతు రసూలుల్లాహ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993) గాయపడిరి. గాయపడిన స్థితిలో గుర్రము నుండి క్రిందికి దిగుటకు వారి ఇరువురి సహాయంను తీసుకొనిరి.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. హమ్రావుల్ అసద్‌లో మాకు లభించిన ఆహారము ఖర్జూరములే. హమ్రావుల్ అసద్ యుద్ధము హిజ్రి 3వ సంవత్సరము షవ్వాల్ మాసంలో జరిగింది. ఈ యుద్ధము నుండి తిరిగి వస్తున్నటు వంటి ఖురైష్‌లు మదీనా నుండి 36 మైళ్ళ దూరంలో ఉన్నటు రౌహాఅ ప్రాంతములో బస చేసిరి. ముసల్మానులకు చాలా నష్టము వాటిల్లింది కావున మనం ఊహించని విధముగా ముసల్మానులపై మెరుపు దాడి చేయాలని, భారి నష్టము వాటిల్లినందున ముసల్మానులు ఈ దాడిని ఎదుర్కొనలేరని బహుశా ఖురైష్‌లు భావించి ఉండవచ్చును. మరోవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌లను వెంబడించుటకు బయలు దేరి హమ్రహుల్ అసద్ ప్రాంతానికి చేరుకున్నారు. బహుశా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కూడ ఖురైష్‌ల సంకల్పం తెలిసి ఉండవచ్చును అందుకే హుజూర్ (స) కూడ వారిని వెంబడించుటకు బయలుదేరినారు. హమ్రవుల్ అసద్ మదీనా నుండి జుల్ హులైఫా వైపు 8 మైళ్ళ దూరంలో గలదు. ఖురైష్‌ల సైన్యానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాకను గూర్చి తెలియగానే వారు మక్కాకు పారిపోయారు. ముసల్మానులకు నష్టం కల్గినందున వారిపై దాడి చేయవచ్చునని భావించుచున్న తరుణంలో ముసల్మానులే దాడి చేయుటకు వస్తున్నారని తెలియగానే భయంతో పారిపోయారు. ఈ సందర్భమున హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ 30 ఒంటెలు, ఖర్జూరములు అందించిరి. కథకుడు ఇట్లనిరి. వాటిని ఒక రోజు రెండుగా, మరో రోజు మూడుగా కోసి వంటలు వండడం జరిగింది. (సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పు ట310, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993), (ఫిరంగ్ సీరత్ పుట 106, ప్రచురణ జవారుల్ అకాడమి కరాచి 2003) ( సీరత్ ఖాతమున్నబీయ్యీన్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ 354,) (షరహ్ జర్కాని, సంపుటి 2, పుట 464, .. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రత్ 1996), పైగా వాటిని భుజించేవారు.

బనూ నజీర్ యుద్ధము హిజ్రి 4వ సం॥లో సంభవించినది. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం యూదుల తెగ బనూ నజీర్ కోటలను 15 రోజుల వరకు చుట్టుముట్టిరి. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చివరికి ఖైబర్ వైపు వెల్లగొట్టిరి. ఆ సమయంలో యుద్ధ సంపద లభించింది. ఆ సమయంలో హుజూర్ (స) సాబిత్ బిన్ ఖైస్‌ను పిలిపించి ఇట్లనిరి. మీ జాతిని నా దగ్గరికి తీసుకొని రమ్ము. అందుకు హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! ఖజ్‌రజ్‌నా? అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాదు, అన్సారులందరిని అని సమాధానమిచ్చిరి. కావున వారు ఔస్, ఖజ్రజ్‌ను వారి దగ్గరికి పిలిచిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలాను కీర్తించిరి. అనంతరం ముహాజిర్లపై చేసిన అన్సార్‌ల ఉపకారములను ప్రస్తావించిరి. మీరు ముహాజిర్లపై చాలా ఉపకారం చేశారు, మీ గృహాలలో వారిని బసచేయించుకున్నారు. మీపై ముహాజిర్లకు ప్రాధాన్యత నిచ్చారు. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీరు కోరినచో బనూ నజీర్ నుండి లభించిన ధనమును అనగా అవిశ్వాసులతో యుద్ధము చేయకుండా ముసల్మానులకు లభించిన సంపదను మీలో, ముహాజిర్లలో సమానంగా పంచెదను. ఇటులైనచో ముహాజిర్లు గతము






మాదిరిగానే మీ గృహములు, ధనములలో యుందురు. ఒకవేళ మీరు కోరినచో ఈ సంపదను మీలో మరియు ముహాజిర్లలో సమానంగా పంచెదను, అనగా సగం సగం, అప్పుడు మీరు వారితో గతంలో ఏ విధముగా వ్యవహరించే వారో అదే విధముగా వ్యవహరించవలెను. వారు గతంలో వలే మీ గృహాలలోనే ఉండేదరు. గతంలో ఏ విధముగా సోదర బాంధవ్యమును కొనసాగించారో అదే విధముగా సోదర బాంధవ్యమును కొనసాగించవలెను. కాని మీరు కోరినచో ఈ ధనమును ముహాజిర్లలో పంచి పెట్టెదను. తద్వారా వారు మీ గృహములను విడిచి పెట్టుతారు. సంపద మొత్తము వారికి లభించును. ఫలితముగా వారు మీ గృహాలను విడిచి వెళ్ళేదరు. గతంలో వారిపై మీకు ఉన్నటు వంటి ఏ బాధ్యత కూడ ఇకపై మీకు ఏ విధముగాను ఉండదు. బదులుగా హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజియల్లాహు అన్హు, హజ్రత్ సాద్ బిన్ మఆజ్ ఇద్దరు ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! సల్లల్లాహు అలైహి వసల్లం. మీరు ఈ ధనమును ముహాజిర్లలో పంచి పెట్టండి. మాకు ఆ ధనముతో ఎలాంటి పని లేదు, కాని వారు గతము మాదిరిగానే మా గృహాలలో వుందురు. మీరు ఆ ధనము మొత్తాన్ని ముహాజిర్లలోనే పంచి పెట్టండి. అన్సార్‌లకు ఇవ్వవలసిన అవసరం ఏమి లేదు. కాని వారిపై మాకు ఉన్నటు వంటి బాధ్యత అనగా ముహాజిర్లు, అన్సార్‌ల సోదర బాంధవ్యం, మా గృహాలకు వచ్చి వెళ్ళ హక్కు, మా గృహాలలో నివాసం ఉండబడే హక్కు మొ॥నవి గతం మాదిరిగానే కొనసాగును. వెంటనే అన్సార్ కూడ గట్టిగా ఓ దైవ ప్రవక్తా! ఇందుకు మేమందరము రాజీ పడుతున్నాము, అంగీకరిస్తున్నామని అనిరి. బదులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! అన్సార్, అన్సార్ సంతానమును కరుణించుము.

అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఫై సంపదను అనుగ్రహించెను. ఆ సంపదను హుజూర్ (స) ముహాజిర్లలోనే పంచి పెట్టిరి. అన్సార్‌లలో కేవలం ఇరువురికి గాకుండా మరెవరికి ఇవ్వలేదు. ఆ ఇరువురు హజ్రత్ సుహైల్ బిన్ హునైఫ్ (రజి), మరియు హజ్రత్ అబూ దజాన (రజి)లు. హుజూర్ (స) హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్(రజి)కు ఇబ్నే అబీ హాఖీకి యొక్క ఖడ్గమును బహూకరించిరి. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పుట 325, ......ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993), (ఇట్లస్ సీరతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం పుట 264-265, దారుస్సలాము, హిజ్రి 1424,) ( ఉమ్దతుల్ ఖారి షరహ్ సహి బుఖారి, సంపుటి 12, పుట 204, కితాబుల్ వకాలత్ ప్రచురణ దారు అహ్‌యా ఉత్తరాస్ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ సాద్ తల్లి హజ్రత్ హమ్రహ్ బిన్తె మస్‌వూద్ మృతి చెందినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దౌమతుల్ జందల్‌లో వుండిరి. ఈ యుద్ధము హిజ్రి 5వ సం॥లో రబీవుల్ అవ్వల్ నెలలో సంభవించినది. హజ్రత్ సాద్ ఈ యుద్ధములో హుజూర్(స) వెంట వుండిరి.

హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యద్ ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో లేని సమయంలో హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) తల్లి మరణించినది. అందుకు నా తల్లి మరణించినది, మీరు ఆమె నమాజ్ జనాజ చదివించగలరని నేను కోరుకుంటున్నాని సాద్ వేడుకొనిరి. ఆమె మరణించి ఒక నెల గడిచినను వారు సల్లం ఆమె నమాజ్ జనాజ చదివించిరి. అనగా ఒక నెల తరువాత వారికి మరణించిన విషయం తెలిసింది. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒక కోరికను గూర్చి ప్రశ్నించిరి. అది వారి తల్లిగారిది. వారి ఆ కోరిక తీరక ముందే వారు మృతి చెందిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు ఆమే తరుపున ఆ కోరికను నెరవేర్చుమని సఅద్(రజి)కు అనుమతిచ్చిరి.

హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యద్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇట్లు వేడుకొనిరి. నా తల్లి మృతి చెందినది. కాని ఈ విషయంలో నా తల్లి ఏ ఆదేశంను ఇవ్వలేదు. కాని నేను వారి తరపున దానము చేసినచో అది వారికి లాభము కలిగించునా?. అందుకు హుజూర్ (స) అవునని సమాధానమిచ్చిరి. అప్పుడు ఏ దానము మీకు ఎక్కువ ఇష్టమని హుజూర్ (స) వారడిగిరి. మంచి నీళ్ళు త్రాగించడం అని హుజూర్ సమాధానమిచ్చిరి. (అత్తబుకాతుల్ కుబ్రాలి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 461-462, సఅద్ బిన్ ఉబాదహ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

బహుశా ఆ కాలంలో నీళ్ళ కొరత అధికముగా ఉండేది కావచ్చును. మొత్తానికి మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ సాద్ ఒక బావి తవ్వించి, దానికి ఉమ్మే సఅద్ అని నామకరణం చేసిరి. అనగా వారి తల్లి పేరున దానిని ప్రారంభించిరి.

అల్లామా అబూతయ్యబ్ షంసుల్ హఖ్ అజీమాబాది అబూదావూద్ విశ్లేషణలో ఇట్లు వ్రాసిరి. అన్నిటిని మించిన దానము మంచి నీళ్ళు అని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎందుకన్నారనగా హజ్రత్ సఅద్‌కు మంచినీళ్ళు త్రాగించమని సూచించుటకు గల కారణం, ఆ కాలములో మంచి నీళ్ళ కొరత వుండేది. అంతేగాకుండా నిత్యవరసారలన్నింటికన్న మంచినీటికే అధిక ప్రాధాన్యత ఉండును. మరల ఇట్లనిరి. మంచి నీళ్ళు ధార్మిక, ప్రాపంచిక విషయములలో అన్నిటి కంటే లాభదాయకమైన, ప్రత్యేకంగా ఆ వేడి దేశములలో అత్యవసర వస్తువు అయినందున వారు దానిని ఉత్తమ దానమని తెలిపిరి. అందుకే అల్లాహ్ తాలా ఆ ఉపకారమును గూర్చి “వ అన్‌జల్నా మిన స్సమాయి మాఅన్ జహూర ” అనే సూక్తిలో తెలియజేసెను. అనగా మేము ఆకాశం నుండి పరిశుద్ధమైన నీటిని అందించాము. మదీనాలో మంచినీటికి చాలా ప్రాధాన్యత గలదు. మదీనాలో వేడి తాపము, సాధారణ అవసరము, నీళ్ళ కొరత వలన దానిని అధిక విలువైనదిగా భావించబడెను. (అవాముల్ మఅబూద్ షరహ్ సునన్ అబీ దావూద్, సంపుటి 3, పుట 65-66, కితాబు జ్జకాత్, బాబ్ ఫి ఫజలుస్సైఖి అల్ మాఉ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

నేటికి నీటిని విలువైనదిగానే భావించబడుతుంది. ఇందుకు ప్రభుత్వములు కూడ సూచిస్తుంటాయి. కావున జాగ్రతలు పాటించవలెను. మొత్తానికి వారు (రజి) కేవలం బావి త్రవించి వదిలివేయలేదు. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజి ఇట్లనిరి. బనూ సఅదకు చెందిన హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజి గారి తల్లి మృతి చెందినది. వారి తల్లి సమాధి చేయబడిన తరువాత వారు (రజి) నేరుగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్ ! నా తల్లి మరణించినది. ఆ సమయంలో నేను వారి వద్ద లేకుంటిని. బహుశా వారు తిరిగి వచ్చిన తరువాత వారికి తెలిసి ఉండవచ్చును. నేను ఇంతకు ముందు ప్రయాణంలో ఉండగా తెలిసిందని అన్నాను. మొత్తానికి ప్రయాణంలో తెలిసిన, తిరిగి వచ్చాక తెలిసిన మరణించిన సమయంలో వీరు (రజి) అక్కడ లేకుండిరి. మొత్తానికి వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇట్లు వేడుకొనిరి. నేను నా తల్లి మరణించిన సమయంలో లేను. కావున నేను నా తల్లి తరపున ఏమైనా దానము చేసినచో అది వారికి ప్రయోజనము కలిగించునా?. బదులుగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం అవునని తెలిపిరి. అప్పుడు మరల వారు (రజి) ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం నేను మిమ్ము సాక్ష్యముగా భావిస్తూ నా మిఖ్రాఫ్ తోట నేను వారి తరపున దానము చేస్తున్నాని వారు విన్నవించుకొనిరి. (సహి బుఖారి, కితాబుల్ వసాయా, బాబ్ అష్‌హాద్ ఫిల్ వఖ్ఫి, వ సదఖతు హదీస్ 2762)

దాన ధర్మములు చేయడంలో, పేదలను ఆదుకోవడంలో చాలా విశాల హృదయంను గలవారు. చాలా ఖర్చు చేసేవారు. ఇంకా వారి ప్రస్తావన కొనసాగుతుంది. రాబోవు జుమాలో ప్రస్తావింతును. ఇన్ షా అల్లాహ్.

☆ ☆ ☆

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

# జుమా ప్రసంగము

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ మహత్తరమైన పుస్తకము "ఇస్లాం తత్వ జ్ఞానము"లో అల్లాహ్ తఆలాను పొందుటకు, గుర్తించుటకు, అతనిపై నమ్మకమును దృఢపరచుటకు అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన అంశాలను తెలియపర్చుతూ ఎనిమిది మార్గములను ప్రస్తావించారు. అవి మానవ జన్మ ఉద్దేశమును కూడ పూర్తి చేయునటువంటివి.

"ఒక వైపు ధనమును ప్రేమిస్తు మరో వైపు అల్లాహ్ తఆలాను ప్రేమించుట మీకు సాధ్యము కాదు. కేవలం ఒక దానిని మాత్రమే ప్రేమించ గలరు. కావున అల్లాహ్ తఆలాను ప్రేమించు వ్యక్తి అదృష్టవంతుడు. అల్లాహ్ తఆలాను ప్రేమిస్తు తన ధనములో నుండి అల్లాహ్ తఆలా మార్గములో మీలో ఎవరైనా వినియోగించినచో అతని ధనములో ఇతరుల కంటే ఎక్కువ శుభము కలుగునని నేను విశ్వసిస్తున్నాను.

అవగాహన లేనివారికి, నూతన అహ్మదీయులకు, నిర్లక్ష్యం వహించు వారికి లేదా నిర్లక్ష్యం వహించకున్నను కొన్ని సార్లు ధనమును త్యాగము చేయుటకు ఆసక్తిని కనబర్చని వారికి హుజూర్ (అ) ఆసక్తిని కల్పిస్తున్నారు. ఇలాంటి వారికి శ్రద్ధను కల్పించాలి. ఒకవేళ మీరు స్వచ్ఛమైన అనుబంధమును కల్గియున్నచో కొంత మేర తప్పకుండా చందా చెల్లిస్తామని దేవునితో వాగ్దానము చేయవలెను.

గేంబియాకు చెందిన ఒక లోకల్ మిష్నరి కెబ్బా జాలో గారు ఇట్లు వ్రాసిరి. అబ్దుల్లాహ్ ఈ జావో అనబడే ఒక నూతన అహ్మదీయుడు అక్కడి ఒక ప్రాంతీయ గ్రామానికి చెందినవారు. వీరు మొక్కజొన్నలు, వేరుశనగా పంటలను పండించేవారు. కాని గత కొన్ని సంవత్సరాలు పంట సరిగా రావడం లేదు. ఈ సంవత్సరం వీరు తమ వేరుశెనగ ను విక్రయించి, పంటలో మరియు వ్యవసాయంలో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన లాభాలు చేకూరాలని 700ల దలాసీలను తమ వఖ్ఫేజదీద్ చందాగా చెల్లించినారు. మరల వారిట్లు తెల్పిరి. ఇలా చందా చెల్లించడం వలన అల్లాహ్ తాలా వారి పంటలో గతం సంవత్సరం కంటే మూడు రెట్లు అధిక లాభంను చేకూర్చినాడు.

ఇండియా నుండి అబ్దుల్ మహ్మూద్ ఇన్స్పెక్టర్ వఖ్ఫె జదీద్ ఇట్లు వ్రాసిరి. ఒక స్నేహితునికి కిరాణ హోల్ సేల్ దుకాణమున్నది. ఒక రోజు దుకాణములో చాలా తక్కువ మంది కొనుగోలుదారులు వచ్చిరి. మరుసటి రోజు దుకాణము తెరవగానే వారు వంద రూపాయల బదులు మూడు వందల రూపాయలు ఆ పెట్టెలో వేసి అల్లాహ్ తఆలాతో ఒక రకంగా వ్యాపారము చేసిరి. కావున అదే రోజు మధ్యాహ్నము తర్వాత వారి వద్దకు ఎనిమిది మంది కొనుగోలు దారులు వచ్చిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఆ రోజు చాలా మంచి ఆదాయము వచ్చెను.

అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ సంవత్సరం వఖ్ఫె జదీద్‌లో చేరిన వారి సంఖ్య 18 లక్షల 21 వేలకు చేరినది. ఈ సంవత్సరం క్రొత్తగా చేరిన వారి సంఖ్య 79 వేలు గలదు.

భారత రాష్ట్రములలో ప్రథమ స్థానము కేరళ పొందెను. జమ్మూ కశ్మీంర్ రెండవ, కార్ణటక మూడవ అనంతరం తమిళనాడు మరల తెలంగాణ మరల పంజాబ్, మరల వెస్ట్ బంగాల్, మరల ఢిల్లీ, మరల ఉత్తర ప్రదేశ్.

నూతన సవంత్సర నిజమైన శుభాకాంక్షలు మనపై బాధ్యతలను మోపుతున్నది. దీనిని ప్రతి అహ్మది చిన్నా పెద్ద, స్త్రీ పురుషులు అందరు గుర్తించవలెను. ఇందు కొరకు తమ ప్రతిభ సామర్థ్యములను మొత్తం వినియోగించవలెను.

సయ్యెద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 03 జనవరి 2020 ( 03 సులహ్ 1399 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ మహత్తరమైన పుస్తకము "ఇస్లాం తత్వ జ్ఞానము"లో అల్లాహ్ తఆలాను పొందుటకు, గుర్తించుటకు, అతనిపై నమ్మకమును దృఢపరచుటకు అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన అంశాలను తెలియపర్చుతూ ఎనిమిది మార్గములను ప్రస్తావించారు. అవి మానవ జన్మ ఉద్దేశమును కూడ పూర్తి చేయునటువంటివి. కావున ఇప్పుడు నేను నేటి అంశమును బట్టి వాటిలోని ఒక మార్గము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తిని ప్రవేశపెట్టెదను. అది 5వ మార్గమని హుజూర్ (అ) తెల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"జీవిత ఉద్దేశమును పొందుటకు శక్తివంతుడైన అల్లాహ్ **ఐదవ సోపానము**గా అల్లాహ్‌ను పొందు గట్టి ప్రయత్నమును నిర్ణయించెను. అనగా తమ ఆస్తిపాస్తులను అల్లాహ్ మార్గములో ఖర్చు చేసి, తమ శక్తులను అల్లాహ్ మార్గములో ఉపయోగించి, తమ ప్రాణాలను అల్లాహ్ మార్గములో ఖర్చు చేసి , తమ తెలివి తేటలను అల్లాహ్ మార్గములో ఖర్చుచేసి అతనిని కనుగొన వలెను. ఈ విషయమునే అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను.

جَاهِدُوْا بِاَمْوَالِكُمْ وَاَنْفُسِكُمْ فِيْ سَبِيْلِ اللّٰهِ ؕ

(అత్తౌబహ్ 9:41),

وَمِمَّا رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ○

(అల్ బఖరహ్ 2:4),

وَالَّذِيْنَ جَاهَدُوْا فِيْنَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا ؕ

(అల్ అన్కబూత్ 29:70)

అనగా, తమ సంపదలు, తమ ప్రాణాలు, తమ జీవితపు ప్రతి శక్తిని అల్లాహ్ కొరకు వినియోగించుటకు ప్రయత్నించుము. మేము మీకిచ్చిన వివేకము, జ్ఞానము, కళలను, నైపుణ్యంను అల్లాహ్ కొరకు వినియోగించుము. మా మార్గము నందు అన్ని రకాలుగా ప్రయత్నము చేయు వారికి మేము మా మార్గములను చూపింతుము." (ఇస్లాం ఉసూల్‌కి ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 418-419).

మరల అల్లాహ్ తఆలా ప్రీతిని పొందు మార్గమును తెలుపుతు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరొక చోట ఇట్లు తెలిపిరి.

"ఒక వైపు ధనమును ప్రేమిస్తు మరో వైపు అల్లాహ్ తఆలాను ప్రేమించుట మీకు సాధ్యము కాదు. కేవలం ఒక దానిని మాత్రమే ప్రేమించ గలరు. కావున అల్లాహ్ తఆలాను ప్రేమించు వ్యక్తి అదృష్టవంతుడు. అల్లాహ్ తఆలాను ప్రేమిస్తు తన ధనములో నుండి అల్లాహ్ తఆలా మార్గములో మీలో ఎవరైనా వినియోగించినచో అతని ధనములో ఇతరుల కంటే ఎక్కువ శుభము కలుగునని నేను విశ్వసిస్తున్నాను. ఎందుకనగా ధనము తనంతట తాను రాదు. దేవుని ఆకాంక్షతో వస్తుంది. కావున అల్లాహ్ తఆలా కొరకు ధనములోని కొంత భాగమును వీడిన వ్యక్తి దానిని తప్పక తిరిగి పొందును. కాని ధనమును ప్రేమిస్తు అల్లాహ్ తఆలా మార్గములో తగిన విధముగా వినియోగించని వ్యక్తి అ ధనమును తప్పక పోగొట్టుకొనును."

(మజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 3, పుట 497)

మరల వారు(అ) ఇట్లనిరి. నేను ఇంత చందా చెల్లిస్తానని మన జమాఅత్‌లోని ప్రతి వ్యక్తి, ప్రతి పరిశుద్ధ ఆత్మ గలవారు నిర్ణయించుకొనవలెను. అల్లాహ్ తఆలా కొరకు ప్రతిజ్ఞ చేసిన వ్యక్తి ఆహారములో అల్లాహ్ తఆలా శుభములు కల్పించును. (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 41).

అవగాహన లేనివారికి, నూతన అహ్మదీయులకు, నిర్లక్ష్యం వహించు వారికి లేదా నిర్లక్ష్యం వహించకున్నను కొన్ని సార్లు ధనమును త్యాగము చేయుటకు ఆసక్తిని కనబర్చని వారికి హుజూర్ (అ) ఆసక్తిని కల్పిస్తున్నారు. ఇలాంటి వారికి శ్రద్ధను కల్పించాలి. ఒకవేళ మీరు స్వచ్ఛమైన అనుబంధమును కల్గియున్నచో కొంత మేర తప్పకుండా చందా చెల్లిస్తామని దేవునితో వాగ్దానము చేయవలెను. అల్లాహ్ తఆలా కృపానుసారము లక్షలాది వినమ్రులకు చందా ప్రాముఖ్యత చెప్పినప్పుడు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ధన త్యాగములో ముందడుగు వేయుటకు కృషి చేస్తారు. ఈ కారణం వలనే నేను గత కొన్ని సంవత్సరాలుగా నూతన అహ్మదీయులను ధన త్యాగ వ్యవస్థలో గాని, జమాఅత్ ఆర్థిక వ్యవస్థలో గాని పాల్గొనునట్లు చేయాలని జమాఅత్ వ్యవస్థకు సూచించు చున్నాను. ఎవరైన ఒక పిన్స్ (పైసా)ను చెల్లించు స్థోమతను కల్గినను వారి ఆ ఒక పైసానైన చెల్లించుటకు ప్రయత్నించవలెను. కొన్ని చోట్ల కొంత మందికి ఉన్నటు వంటి ఆర్థిక వనరులు ఉన్నందువలన జమాఅత్ వ్యవస్థీకుల ప్రోత్సహాం వలన ఉదా॥ ఆఫ్రికా లేదా ఇతర పేద దేశాలలో తమ బంధువు మిత్రుల వైపు నుండి కొన్ని కొన్ని సార్లు వారే చందాలు చెల్లిస్తుండడంను మనకు అప్పుడప్పుడు కనిపిస్తూనే ఉంటుంది. లేదా మా తరుపున ఫలాన పేదవారి పేరున చెందా తీసుకొమ్మని నగదును చెల్లిస్తుంటారు. ఇది కూడ ఒక పుణ్యకార్యమే, మంచిదే. కాని ఆ పేదవారు కూడ తమ వంతుగా తమ సామర్థ్యం మేరకు తప్పకుండా భాగస్వాములు కావలెను. కేవలం ధనమును ప్రోగు చేయడం లక్ష్యం కాదు. అల్లాహ్ తాలా ప్రేమను పొందుటకు ధార్మిక మార్గములో ధనమును ఖర్చు చేయవలెను. జమాఅత్ వ్యవస్థీకులు ఇతరులను ప్రోత్సహించడం వారు పేదవారి తరుపున చందాలు చెల్లించడం వంటివి జరుగుచున్న విషయాలు నాకు కూడ తెలుస్తున్నాయి. కావున ఇలా జమాఅత్ వ్యవస్థీకులు ఇలా చందాలు సేకరించడం మంచిది కాదు.

మొత్తానికి సాధారణముగా కొన్ని సందర్భాలలో ప్రత్యేకముగా ఆర్థిక త్యాగాలకు చెందిన నివేదికల ద్వారా తెలుయునదేమనగా, పేదవారి ఆర్థిక త్యాగాలను గూర్చిన ప్రస్తావనయే అధికముగా ఉంటుంది. దైవ మార్గములో ఖర్చు చేయాలనే ఆలోచనలు వారికి చాలా బాగా ఉంటాయి. కావున నేను నా ప్రసంగంలో అధికముగా వారిని గూర్చియే ప్రస్తావించుతాను, తెల్పుతుంటాను. కొందరి త్యాగ స్ఫూర్తిని చూసినచో ఆశ్చర్యం కల్గుతుంది. ఒకవేళ ఎవరి వద్దనైన కావలసినంత డబ్బు ఉండి, ఆర్థిక వనరులు ఉండి, నలువైపుల నుండి డబ్బు వస్తున్నచో అందులో నుండి కొంత డబ్బును దైవ మార్గంలో చెల్లించడం అంత కష్టమైన విషయం కాదు. కాని ఇబ్బందులు, పేదరికం ఉన్నప్పటికి దేవుని ప్రేమను పొందుటకై దైవ మార్గములో ధన త్యాగం చేయుటయే నిజమైన త్యాగమన బడుతుంది. ఇలాంటి త్యాగమే అల్లాహ్ తాలా సాన్నిహిత్యాన్ని పొందుటకు మూలమవుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో కూడ ఇలాంటి ఉదాహరణలు మనకు కనిపిస్తూనే ఉంటాయి. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు కొన్ని పుస్తకాలను ప్రచురించుటకు నగదు కావలసి యుండెను. అప్పుడు ఈ అవసరాన్ని తెల్పుచూ మీ జమాఅత్ వారందరికి ఈ అవసరాన్ని తెలియజేస్తూ ఇంత మొత్తంలో నగదు ఏర్పాటు చేయగలరని హుజూర్ (అ) ఒక మిత్రునికి సూచించగా, ఆ మిత్రుడు జమాఅత్ సభ్యులందరికి తెలియజేయకుండా కేవలం తన వైపు నుండి వారికి ఆర్థిక వనరులు లేకున్నను, ఇబ్బందులు ఉన్నప్పటికి ఒక విధముగా క్లిష్ట పరిస్థితులు ఉన్నాయనే భావించాలి. అయినను వారు వారొక్కరే ఆ నగదును ఏర్పాటు చేసి, పైగా ఆ జమాఅత్ సభ్యులందరు ఇచ్చినట్లుగా, ఏ మాత్రం అనుమానం రాకుండా హుజూర్ (అ)కు అందించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి కూడ ఈ విషయం తెలియదు. కాని ఆ నగరానికి చెందిన మరో మిత్రునితో నాకు చాలా అవసరం వచ్చినప్పుడు మీ జమాఅత్ చాలా గొప్ప సహాయం చేసిందని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ మిత్రునికి కృతజ్ఞత తెల్పినప్పుడు ఆ త్యాగంను గూర్చి అందరికి తెలిసింది, ఆ విషయం బయటపడింది. అప్పుడు ఆ అవసరాన్ని కేవలం జమాఅత్‌కు చెందిన ఒకే వ్యక్తి చేశాడని తెలిసినప్పుడు మిగిలిన వారందరు ఆ అదృష్టం నుండి మమ్ములను ఎందుకు దూరం చేశావని వారిపై కోపాన్ని ప్రదర్శించారు. ఇలా చందా చెల్లించినవారు మున్ని జఫర్ అహ్మద్ (రజి) గారు. వీరు ఆ సమయంలో తమ భార్య నగలను విక్రయించి ఆ నగదు చందా రూపంలో చెల్లించిరి. నిశ్చయముగా వారి భార్య కూడ ఆ త్యాగములో పాల్గొన్నారు. మున్ని అరోడ (రజి) గారు, మున్ని జఫర్ అహ్మద్ (రజి)గారి మిత్రులు. ఇరువురు కపూర్తల నగరానికి చెందినవారే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ద్వారా వారికి ఈ విషయం తెలిసినప్పుడు మాకు ఆ విషయం ఎందుకు తెలియనివ్వలేదు, మమ్ములను ఆ సత్కార్యము నుండి ఎందుకు దూరం చేశారని వారు మున్ని జఫర్ అహ్మద్ (రజి) గారితో చాలా కాలం పాటు మాట్లాడకుండా ఉన్నారు. (అస్‌హాబే అహ్మద్, సంపుటి 4, పుట 97-98)

ఇలాంటి వారిని కూడ అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అనుగ్రహించిరి. వీరు దేవుని ప్రీతిని పొందుటకు అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉండేవారు. ఈ ఆదర్శమును ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు చూపించిరి. ఆ అదర్శమును నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించువారు ఆచరించి చూపిరి. ఈ ఆదర్శం కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలం వరకే పరిమితం కాకుండా నేడు కూడ ఇలాంటి ఉదాహరణలు మనకు కనిపిస్తూనే ఉన్నాయి. ఏ విధముగా జమాఅత్ సభ్యులు వివిధ రకాల ప్రోత్సాహకాలలో త్యాగాలు చేస్తున్నారో మనం చూడవచ్చును. తమపై ఇబ్బందులను కలుగజేసుకొని ధన త్యాగాలు చేస్తున్నారు. కాని అల్లాహ్ తాలా కూడ ఎవరికి అప్పు ఉండదు. ఏ విధముగా వారికి తిరిగి ఇచ్చి వేస్తుంటాడు. కొన్ని సంఘటనలు, కొన్ని ఉదాహరణలు ఇప్పుడు నేను మీ ముందు ప్రస్తావించెదను. ఈ రోజు వఖ్ఫే జదీద్ యొక్క నూతన సంవత్సర మును గూర్చి ప్రకటన చేయవలసి యున్నందున వఖ్ఫే జదీద్ ఆధారముగా కొన్ని ఉదాహరణలను మీ ముందు ప్రస్తావించెదను.

గేంబియాకు చెందిన ఒక లోకల్ మిష్నరి కెబ్బా జాలో గారు ఒక సంఘటనను ఈ విధముగా తెలియజేశారు. అల్లాహ్ తాలా తన దాసులతో, త్యాగశీలురలతో ఏ విధముగా వ్యవహరిస్తున్నాడనే విషయం ఈ సంఘటణ ద్వారా మనకు తెలుస్తుంది. వారిట్లు వ్రాసిరి. అబ్దుల్లాహ్ ఈ జావో అనబడే ఒక నూతన అహ్మదీయుడు అక్కడి ఒక ప్రాంతీయ గ్రామానికి చెందినవారు. వీరు మొక్కజొన్నలు, వేరుశనగా పంటలను పండించేవారు. కాని గత కొన్ని సంవత్సరాలు పంట సరిగా రావడం లేదు. ఈ సంవత్సరం వీరు తమ వేరుశెనగ ను విక్రయించి, పంటలో మరియు వ్యవసాయంలో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన లాభాలు చేకూరాలని 700ల దలాసీలను తమ వఖ్ఫేజదీద్ చందాగా చెల్లించినారు. మరల వారిట్లు తెల్పిరి. ఇలా చందా చెల్లించడం వలన అల్లాహ్ తాలా వారి పంటలో గతం సంవత్సరం కంటే మూడు రెట్లు అధిక లాభంను చేకూర్చినాడు. అలా వారు మరల పంటలు వేసిన తరువాత మరో వెయ్యి దలాసీలను వఖ్ఫే జదీద్ చందాగా చెల్లించారు.

మరల ఉత్తర గేంబియాకు చెందినఒక గ్రామములో ఉస్మాన్ గారనే మిత్రులుండేవారు. వారిట్లనిరి. గత సంవత్సరం వారు వఖ్ఫే జదీద్ చందా కొరకు ఒక బకెట్ మొక్కజొన్నలను ఇచ్చెదనని వాగ్దానం చేసెను. ఒక ధనవంతుడి వద్ద ధనము ఉన్నప్పుడు ఒకవేళ ఎవరి వద్దనైన ఒక లక్ష ఫౌండ్లు ఉన్నచో వారు అందులో నుండి ఒక వెయ్యి ఫౌండ్లుగాని, వెయ్యి డాలర్లుగాని లేదా 5వేల ఫౌండ్లుగాని చందాగా చెల్లించినచో అది అతనికి అంత గొప్ప త్యాగము అనబడదు. కాని వీరు తాము తినడం కోసం లేదా మరల పంటలు వేయడం కోసం విత్తనాలను నిల్వ ఉంచుకుంటారు. పట్టణాలలో ఉండేవారికి, ఐరోపా దేశాలలో ఉండేవారికి ఒక బకెట్ మొక్క జొన్నలు అంతగా ప్రాముఖ్యత ఉండదు. కాని ఆ పల్లేటూరు వారికి అవి చాలా విలువైనవి. ఇక్కడ మీకు సుమారుగా 5 లేదా 6 ఫౌండ్లకు లభించే ఒక బకెట్ మొక్కజొన్నలను వారు చందాగా చెల్లించుటకు వాగ్దానం చేశారు. గత సంవత్సరం వారికి కేవలం 12 బస్తాల పంట మాత్రమే పండింది. చాలా కష్టముగా వారి ఇంటి ఖర్చులు

పూర్తి చేయబడుచున్నవి. అయినా కూడ వారు తమ వాగ్దానంను నెరవేర్చినారు. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి 30 బస్తాల మొక్కజొన్నలను పంట రూపంలో ఈ సంవత్సరం అందించాడు. అంతేగాకా వేరొక పంట 15 బస్తాలు చేతికి అందింది. కావున స్వచ్ఛతతో ఇచ్చిన కొద్ది మొత్తాన్ని కూడ అల్లాహ్ స్వీకరించి అందుకు ఎన్నో రెట్లు అధికముగా అల్లాహ్ తిరిగి మరల వారికి ఇచ్చివేస్తాడు. ఈ విధముగానే అల్లాహ్ తాలా వారి మన్ననలకు, వారి విశ్వాస పటిష్ఠానికి మార్గాని సుమగం చేస్తాడు.

కేమ్రోన్‌కు చెందిన ముఅల్లిమ్ గారిట్లు అల్లాహ్ తాలా అనుగ్రహంను గూర్చిన ఒక సంఘటనను ఈ విధముగా వ్రాసారు: దూగోయి గ్రామములో అహ్మదూ గానే ఒక నూతన అహ్మదీయుడు ఉండేవారు, వారికి వక్ఫే జదీద్ చందాను గూర్చి తెలియజేసినప్పుడు వారు రెండు బకేట్‌ల మొక్కజొన్నలను చందాగా చెల్లించిరి. ఇక్కడి ప్రజలు చిన్న చిన్న త్యాగాలే చేయుచున్నారు. వారు మన ముఅల్లిమ్ గారితో మాకు వ్యవసాయంలో సరిగా దిగుబడి రావడం లేదు. పెట్టుబడికి నా వద్ద సరిగా డబ్బులు లేకపోవడం వలన నేను పెట్టవలసిన పెట్టుబడి పెట్టలేకపోయాను. ప్రభుత్వం లోను ద్వారా సహాయం అందిస్తుంది, కాని అందు కోసం ముందుగా కొంత డబ్బును జమ చేయవలసి ఉంటుంది. అప్పుడే ప్రభుత్వం ఋణమును అందిస్తుంది అని తెల్పిరి. మరల వారిట్లనిరి. నా వద్ద డబ్బులేనందున నేను డబ్బు జమ చేయలేక పోయాను. ప్రభుత్వం లోనుకు అర్హులుగా ప్రకటించిన పట్టికలో నా పేరు ఉన్నప్పటికి నేను డబ్బు జమ చేయలేక పోయాను అని చెప్పుకొని వాపోయిరి. అందుకు మన ముఅల్లిమ్ గారు మీరు తహజ్జుద్ నమాజ్‌ను చదవడం అలవాటు చేసుకోండి, ఆపై అధికముగా దుఆలు చేయండి, ఫలితముగా అల్లాహ్ తాలా మీకు సహాయం చేయునని సూచించెను. మరల కొన్ని రోజుల తరువాత వారు మన ముఅల్లిమ్ వద్దకు వచ్చి అల్లాహ్ తాలా తన దుఆను ఆలకించాడని తెలిపెను. నేను ప్రభుత్వానికి జమ చేయవలసిన డబ్బును జమ చేయకున్నను సంబంధిత అధికారులు నా వ్యవసాయం కోసం, నీటి పారుదల కోసం, మోటర్ కోసం, అంతేగాకా నా వ్యవసాయంను వృత్తి చేసుకోవడం కోసం, విత్తనాల కోసం 5లక్షల ఫ్రాంక్‌లను చేయుతగా అందించింది. ఫలితముగా నేను చాలా కష్టపడి వ్యవసాయం చేయడం ప్రారంభించాను. అల్లాహ్ తాలా దయ వలన నేను చేసిన కృషికి మంచి ఫలితాలు వస్తాయని ఆశించసాగిరి. వారు మరల ఇట్లనిరి. అల్లాహ్ తాలా నా చిన్నపాటి త్యాగాన్ని స్వీకరిస్తూ అందుకు ప్రతిఫలముగా నన్ను బహుమానాఅత్ సత్కరించెను. ఫలితముగా వారు తమ వక్ఫే జదీద్ చందాను రెట్టింపు చేసి చెల్లించిరి.

ఇండోనేషియాకు చెందిన నూర్ ఖైప్ మురబ్బీ సిల్‌సిలా గారు ఇట్లు తెల్పిరి: " ఒక భార్యభర్తల జంట ఉన్నదానితో సంతృప్తి చెందుచూ సాధారణ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. అయినా కూడ క్రమం తప్పకుండా చందాలు చెల్లించుచుండిరి. వారు సంపాదించిన దానిలో నుండి కొంత డబ్బును ప్రతిరోజు ఒక బాక్స్‌లో వేసేవారు. ముభల్లిఘ్ గారు ఎప్పుడు చందా కోసం వెళ్ళినా వారు ఆ బాక్స్‌లో నుండి డబ్బుతీసి చందా చెల్లించేవారు. ఎక్కడో దూర ప్రాంతపు దీవులలో ఉంటారు. ఒకసారి వారి వద్దకు ఒక సంవత్సరము వరకు మన ముభల్లిఘ్‌లు వెళ్ళలేదు. అయినా కూడ వారు చందా కోసం డబ్బులను క్రమం తప్పకుండా జమ చేసేవారు. ఒక సంవత్సరము తరువాత మన ముభల్లిఘ్ గారు వారి వద్దకు వెళ్ళిచూడగా వారి బాక్స్‌లో చాలా నగదు జమ అయి ఉంది. ఆ డబ్బును వారు చందాగా చెల్లించిరి. ఆ తరువాత వారిట్లనిరి. ఈ సంవత్సరము మాకు చాలా లాభము వచ్చింది. ఫలితముగా మాకు చందా యొక్క శుభములను గూర్చి కూడ అర్థమైపోయింది. మా విశ్వాసం కూడ పటిష్టమైపోయింది. మేము ఆ శుభములను మా కన్నులారా తిలకించాము. మరల ఇట్లనిరి. ఒకసారి మమ్ములను ఒకరు మోసం చేశారు. అలా మోసం చేయడానికి గల కారణమేమిటి? అని చాలా ఆలోచించాము. మేము చందాలు సరిగా చెల్లించడం లేదనే విషయం మాకు అప్పుడు అర్థమైపోయింది. అందుకే మాకు నష్టం జరిగింది. ఫలితముగా ఆ రోజునుండి వారు ఎంతో జాగ్రతగా తమ ఆదాయం నుండి లెక్క ప్రకారముగా చందాల కోసం డబ్బును ఆ బాక్స్‌లో దాచేవారు. అలా బాక్స్‌ను నింపారు. మేము చందా డబ్బులను వేరుచేయనంత వరకు మాకు మనశ్శాంతి లభించేది కాదని, సంతృప్తి ఉండేది కాదని తెలుపేవారు. మొత్తానికి అల్లాహ్ తాలా వారి నష్టం ద్వారా ఇతరులకు సంస్కరించాడు. ఫలితముగా వారి విశ్వాసం కూడ పటిష్టమైంది.

మరల ఇండోనేషియాకు చెందిన బషీరొద్దీన్ ముభల్లిఘ్ గారు ఇట్లు తెల్పిరి. ఒక మిత్రుడు తన వక్ఫేజదీద్ చందాగా 5 లక్షల ఇండోనేషియన్ రూపాయలను చెల్లించాడు. ఇండోనేషియన్ రూపాయల విలువ తక్కువగా ఉంటుంది. మొత్తానికి అక్కడి ప్రకారంగా ఈ మొత్తం కూడ పెద్ద మొత్తముగానే చెప్పుకోవచ్చును. కొన్ని రోజుల తరువాత ఒకరు వారి భూమిని వీరికి విక్రయించారు. ఆ భూమిని వీరు 15 మిలియన్‌లకు కొనుగోలు చేసిరి. కొన్ని వారాలకే ఆ భూమి 50 మిలియన్‌లకు మరోక వ్యక్తి వారి నుండి కొనుగోలు చేశాడు. మరల ఇట్లనిరి. చందా వక్ఫేజదీద్ శుభముల వలనే కొన్ని రోజులలోనే నాకు 35 మిలియన్ల లాభము చేకూరిందనే నమ్మకం కల్గింది. ఒక ప్రాపంచికుడు ఈ పరిణామాన్ని తన వ్యాపార నేర్పుగా భావించును. నేను ఎంత తెలివిగా వ్యాపారము చేశానో చూడుము. కొన్ని వారాలలోనే నేను 15 మిలియన్లను 35 మిలియన్లుగా మార్చినాను అని భావించును. కాని అల్లాహ్ తాలా ప్రీతిని పొందాలనుకున్న వారు, అతని అభిమానంను చూరగొనలని చూసేవారు, అతని కోసం త్యాగాలు చేయువారు తమ తమ హృదయాలలో ఏమని ఆలోచించెదరు?. వారి ఆలోచన ఏమనగా నేను అల్లాహ్ మార్గములో చందా చెల్లించాను, త్యాగాలను చేశాము అందుకే అల్లాహ్ తాలా రెట్టింపు చేసి ఇచ్చాడు అని భావించెదరు.

మరల ఇండోనేషియా నుండే విశ్వాసాన్ని పటిష్టం చేయు సంఘటన ఒకటి గలదు. అక్కడి నుండి మఅసూమ్ గారు అనే మన ముభల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు. ఒక అహ్మదీ మిత్రుడు తన ఉపాదికోసం సోలా బీసి అనే ఒక దీపాని వలస వెళ్ళెను. ప్రారంభములో చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కున్నారు. ఉండడానికి వారికి ఎక్కడ చోటు లభించలేదు. వారు మన మిషన్ హౌజ్‌లోనే ఉండేవారు. ఆ తరువాత వారు చేపలను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు విక్రయించడం ప్రారంభించెను. ఒక చిన్న పాటి వ్యాపారమును ప్రారంభించారు. చాలా కష్టపడ్డారు. అతి తక్కువ ఆదాయం సమకూరుతున్నప్పటికి వారు చందాలు చెల్లించడంలో ఎన్నడు వెనుకంజ వేయలేదు. అలా కొంత కాలం తరువాత వారి పరిస్థితులు మేరుగు పడడం ప్రారంభించాయి. మరల ముభల్లిఘ్ గారిట్లు తెల్పిరి. నేడు ఆ ప్రాంతములో వక్ఫేజదీద్‌లో అందరి కంటే ఎక్కువ చందా వీరే చెల్లిస్తున్నారు. వసియ్యత్ కూడ చేశారు. ఇవన్ని కేవలం దైవ మార్గంలోఖర్చు చేయడం వలనే సాధ్యమైయ్యాయి అని తెలిపారు.

గేంబీయాలోనే అబ్దుర్రహ్మాన్ అనే మిత్రులు గలరు. వారికి వారి పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించుటకే చాలా కష్టమవుచుండెను. నాకు చాలా ఇబ్బందులు ఎదురవుచున్నాయని వారు కేంద్రీయ ముభల్లిఘ్‌కు విన్నవించు కొనిరి. వారి ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున మీరు దైవ మార్గంలో ఖర్చు చేయండి, అల్లాహ్ తాలా మీపై తన దయను చూపును అని మన ముభల్లిఘ్ గారు వారికి సలహానిచ్చిరి. అందుకు వారు వక్ఫేజదీద్ చందాగా 250 దలాసీలను చెల్లించిరి. మరల వారిట్లు తెల్పిరి. చందా చెల్లించిన ఒక వారం రోజుల తరువాత వారికి నెలకు 5000 దలాసీపై ఒక ఉద్యోగం లభించింది. వాటి ద్వారా వారు ఎంతో సులువుగా తమ పిల్లల స్కూల్ ఫీజులను చెల్లించారు. అంతేగాకుండా వారు వారి నిత్యవసర వస్తువులను కూడ ఒక్కొక్కటిగా సమకూర్చు కోసాగారు. వారు అల్లాహ్ తాలా యొక్క ఆ శుభములను గూర్చి ప్రజలలో పదే పదే తెలియజేసేవారు. అనగా చందా చెల్లించడం ద్వారా అల్లాహ్ తాలా నాపై తన అనుగ్రహాన్ని కురిపించాడని, నా విశ్వాసాన్ని పటిష్టం చేయడమే గాకుండా, నా సంపదలో కూడ చాలా వృద్ధి కల్గించాడని తెలిపేవారు.

పేదవారు ఏ విధముగా త్యాగాలు చేస్తున్నారు, ఏ విధముగా వారు అల్లాహ్ తాలాపై నమ్మకాన్ని కుదుర్చుకుంటున్నారు. ఏ విధముగా వారి నమ్మకాన్ని అల్లాహ్ తాలా గౌరవిస్తూ వారికి సత్కరిస్తున్నాడు అనే విషయాలు కూడ మనకు ఈ సంఘటనల ద్వారా తెలుస్తుంటాయి. ఘని బసావుకు చెందిన ముభల్లిఘ్ గారు ఒక సంఘటనను ఈ విధముగా వ్రాసారు. మెంటోరియో కమారా అనే మిత్రుడికి వక్ఫేజదీద్ చందాల వైపు శ్రద్ధ కల్పించడం జరిగింది.

అందుకు వారు ఇట్లనిరి. ఇప్పుడు ప్రస్తుతం నా వద్ద నాలుగు వేల ఫ్రాంక్ సీఫాలు గలవు. వీటిని నేను ఇంట్లో సరుకులకోసం దాచిపెట్టాను. నాలుగు వేలకు అంతగా విలువ ఉండదు. వారి కుటుంబసభ్యులు కూడ ఎక్కువ సంఖ్యలో ఉంటారు. వారి ఇంటి ఖర్చులకోసం 4వేల ఫ్రాంక్ సీఫాలను దాచి ఉంటారు. మొత్తానికి ఏదో ఒకటి చేస్తానని చెప్పి ఇంటికి వెళ్ళారు. కొద్ది సమయం తరువాత ఇంటి ఖర్చుల కోసం దాచినటువంటి ఆ నాలుగు వేల ఫ్రాంక్‌లను చందాగా చెల్లించారు. ఆ తరువాత ఇంట్లో సరుకుల కోసం ఇతరుల వద్ద అప్పుచేసెను. లేదా అప్పు చేయుటకు వెళ్ళిపోయేను. మరుసటి రోజు వారి కుమార్తే నగరం నుండి ఇంటికి వచ్చింది. వస్తూ వస్తూ వారికోసం రెండు బస్తాల బియ్యం, ఒక నూనే డబ్బా, మరికొన్ని ఇతర సామాన్లతో పాటు కొంత డబ్బును కూడ తీసుకొచ్చి వారికిచ్చింది. అందుకు వారిట్లనిరి. ఇంటి ఖర్చుల కోసం నేను దాచిన డబ్బును చందాగా చెల్లించడం వలన అల్లాహ్ తాలా చందా శుభం వలన మరుసటి రోజు ఇంటి సరుకులతో పాటు ఇతర అనేక వస్తువులను పదార్థాలను అందించినాడనే నమ్మకం నాకు కల్గిందని తెల్పిరి. అనగా వీరు ఆకలితో ఉంటూ చందాలు చెల్లించేవారు.

అల్లాహ్ తాలా విశ్వాసాన్ని ఎలా పటిష్టం చేస్తాడు అనే మరొక ఉదాహరణను ఫ్రాన్స్‌కు చెందిన అమీర్ గారు తెల్పినారు. ఫ్రాన్స్‌లో ఒక అరబ్ మిత్రులుండేవారు. వారే స్వయముగా ఇట్లు తెల్పిరి. వారు వక్ఫేజదీద్‌ను గూర్చిన నా గత సంవత్సరం జుమా ప్రసంగంను విన్నారు. ఈ రోజు నేను తెల్పుచున్నట్లుగానే ఆ రోజు కూడ దైవ మార్గంలో ఖర్చుచేయువారి ఉదాహరణలను గూర్చి తెలిపాను. మరల వారిట్లనిరి. ఆ జుమా ప్రసంగం నాపై చాలా ప్రభావంను చూపింది. వారి వయస్సు 46 సంవత్సరములు. మరల ఇట్లనిరి. నేను గతంలో ఎన్నడు ఎదుర్కొలేనంత ఆర్థిక కష్టాలను ఎదుర్కొసాగాను. బ్యాంక్ నుండి కూడ అప్పు తీసుకున్నాను. తీసుకున్న అప్పు చెల్లించమని బ్యాంక్ వారు వేదించసాగారు. ఒకవేళ నేను నా అప్పును తీర్చలేనిచో నా అకౌంట్‌ను కూడ నిలిపి వేయుదుమని హెచ్చరికలు కూడ చేసిరి. కొన్ని కొన్ని సార్లు జరిమాన కూడ విధిస్తారు. మరల వారిట్లనిరి. ఆ రోజులలోనే మా వీధిలో సమావేశం నిర్వహించారు. సమావేశంనకు ముందే నా మిత్రుడొకరు నాకు 20 యూరోలను బలవంతముగా నా జేబులో పెట్టెను. అందుకు బహుశా చందా కోసం పనికి వస్తాయని నేను ఆ డబ్బును జేబులోనే ఉంచాను. నావద్ద ఏమి లేకుండెను. నేను ఆ డబ్బును జేబులో ఉంచుకొని సమావేశానికి వెళ్ళాను, అక్కడి సమావేశంలో సెక్రటరి మాల్ చందాను గూర్చి ప్రోత్సహించడం వలన నేను ఆ డబ్బును చందాగా చెల్లించాను. కొన్ని రోజుల తరువాత నాకు నా బ్యాంక్ నుండి ఫోన్ కాల్ వచ్చింది. నాకు చెడు వార్తలు వినడం అలవాటు అయింది, మరోవైపు పరిస్థితులు కూడ అనుకూలముగా లేవు. అందుకే అది దుర్వార్తయే అని, బ్యాంక్ వారు మరింత కఠినంగా వ్యవహరించెదరని భావించాను. కాని బ్యాంక్ వారు నాతో నీ బ్యాంక్ అకౌంట్‌ను మూసివేయకూడదని, పైగా 600 యూరోలు నష్టముగా చూపుతున్న మొత్తాన్ని తిరిగి నీకు ఇచ్చివేయాలని పై నుండి ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. ఆ నగదును నా ఖాతాలో జమా చేయాలని సూచించారు. మరల ఇట్లనిరి. ఇది నిజముగా నాకు ఆశ్చర్యమును కల్గించు అంశమే. ఎందుకనగా సాధరణముగా బ్యాంకులు కఠినముగా వ్యవహరిస్తుంటాయి. ఆ తరువాత కొన్ని రోజులకు నేను పని చేసిన కంపెని వారు నా ఇన్సూరెన్స్‌ను నాకు పెద్ద మొత్తంలో చెల్లించారు. చాలా కాలంగా ఆ నగదు నిలకడగానే ఉన్నది. మరల వారిట్లనిరి. ఈ ఘటణలన్నియు వక్ఫేజదీద్ చందాను గూర్చిన ప్రసంగంను విన్న తరువాత మరియు చిన్న మొత్తంలో చందా చెల్లించిన తరువాత వెలుగులోకి వచ్చాయి. నా విషయంలో కూడ అద్భుతాలు జరుగుతాయని నేను ఎన్నడు ఆలోచించలేదు. ఇతరుల అద్భుతాలను గూర్చి తెలియజేయడం జరుగుతుంది కాని నాతో ఇలాంటి అద్భుతం ఎన్నడు జరుగలేదు. కాని నేడు అల్లాహ్‌తాలా నాకు చందా శుభములను గూర్చి తెలియజేయడం జరిగింది. అప్పుడు నేడు కూడ నిజముగా అద్భుతాలు జరుగుతాయనే వాస్తవం నాకు అర్థమైంది.

హేటికి చెందిన ముభల్లిఘ్ ఖైసర్ గారు ఈ విధముగా తెల్పినారు. ఇది కూడ విశ్వాసాన్ని పటిష్టం చేయునది, అల్లాహ్ తాలా వ్యవహారమును తెలుపు సంఘటనలలో ఒకటి. ఇలాంటి సంఘటనలు వివిధ ప్రాంతాలకు చెందినవి. కొన్ని ఆఫ్రికాలో, కొన్ని అమెరికాలో, కొన్ని యూరప్‌లో కొన్ని తూర్పు దేశాలలో, కొన్ని పశ్చిమ దేశాలలో మరికొన్ని ఉత్తర దక్షణ దేశాలలో చోటు చేసుకుంటున్న సంఘటనలు. వీరిలో ఒకరితో మరొకరికి ఎలాంటి సంప్రదింపులుగాని, సంబంధాలుగాని లేవు. కాని వీరందరి సంఘటనలు ఇంచు మించుగా కలిసి మెలసినట్లు గలవు. పోర్ట్ ఆఫ్ ప్రిన్స్‌కు చెందిన ఒక నూతన అహ్మదీ ఇబ్రాహీం గారు కొన్ని రోజుల క్రితం తమ కార్యాలయం నుండి ఇంటికి వెళ్ళుచున్నారు. మార్గమధ్యలో వారి ఒక ఫైల్ క్రిందపడి పోయింది. అందులో కొన్ని ముఖ్యమైన కాగితాలతో పాటు, కొన్ని గుర్తింపు పత్రాలు కూడ గలవు. 13వేల రూపాయలు కూడ గలవు. వారి కరెన్సీని గోరూద్ అంటారు. వారు తిరిగి వెళ్ళుచు దారి మొత్తంను అన్వేషించారు. అయినా కూడ వారి ఆ ఫైల్ దొరకలేదు. మరల వారిట్లనిరి. అప్పుడు నేను నా వద్ద డబ్బు ఉన్నను లేకున్నను ఎక్కడి నుండైన తీసుకవచ్చి వక్ఫే జదీద్ కోసం ఒక వెయ్యి గోరేద్‌లను చందాగా చెల్లిస్తానని చేసిన వాగ్దానంను పూర్తి చేయుదునని సంకల్పించు కున్నాను. కావున నేను ఒకరి నుండి అప్పు తీసుకొని నా చెందాను చెల్లించాను. నేను చందా చెల్లించిన రోజు సాయంత్రమే ఒక అపరిచిత వ్యక్తి నాకు ఫోన్ చేసి మీ ఫైల్ నా వద్ద ఉన్నది, దానిని నా నుండి తీసుకవెళ్ళమని తెల్పిరి. మరల ఇట్లనిరి. నేను వెంటనే అక్కడికి వెళ్ళాను. ఆ వ్యక్తి నాకు ఆ ఫైల్‌ను అందించాడు. నేను మీ చిరునామను తెలుసుకోవడం కోసం మీ ఫైల్‌ను తెరవ వలసి వచ్చింది. కావున మీరు మీ కాగితాలను, నగదును ఒక్కసారి చూచుకోండి అని అనిరి. నేను ఆ ఫైల్‌ను పరిశీలించి నప్పుడు అందులో ఉన్నటువంటి నగదు, కాగితాలు అన్ని అందులోనే ఉన్నాయి. మరల వారిట్లనిరి. అప్పుడునేను అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపాను. అంతేగాకా కేవలం చెందా శుభంల వలనే నా తప్పిపోయిన కాగితాలు, గుర్తింపు పత్రాలు తిరిగి నాకు దక్కాయనే నమ్మకం ఏర్పడింది. సాధారణముగా నగదును ఎవరు కూడ తిరిగి ఇవ్వరు. కాని నా నగదు నాకు తిరిగి లభించింది.

ఘనికనాకరి నుండి ముభల్లిఘ్ ఇంచార్జ్ ఇలా వ్రాసిరి. కుండియా ప్రాంతములోని ఒక గ్రామములో అబూబకర్ గారు అనే ఒక అహ్మదీయుడికి వక్ఫే జదీద్ చందాను చెల్లించమని తెలుపడం జరిగింది. అందుకు వారు కొద్ది సేపు ఆలోచించారు. ఆ తరువాత తన వాగ్దానంను చెల్లించారు. చందా చెల్లించిన కొన్ని రోజుల తరువాత వారు మన లోకల్ మిష్నరి గారికి ఈ విధముగా తెలిపారు. నిశ్చయముగా జమాఅత్ అహ్మదియ్య దైవజమాఅత్‌యే. నేను ప్రభుత్వ ఉధ్యోగిని. నా కాళు ఒక దుర్ఘటనలో విరిగిపోయింది. అందుకు సరైన వైద్యం సమయానికి అందక పోయినందున నా కాళు సరిగా అతుక్కోలేదు. అందువలన నా కాలు ఒకటి చిన్నదిగా మారింది. ఫలితముగా నాకు చాలా బాధ కలిగేది. ఆ కాళును ఆపరేషన్ చేసి సరి చేయవచ్చునని ఒక డాక్టర్ నాకు సలహా ఇచ్చెను. అందుకని నేను డబ్బును ప్రోగు చేస్తున్నాను. ఈ క్రమంలోనే నేను కొంత డబ్బును కాలి ఆపరేషన్ కోసం ప్రోగుచేశాను. ఆపై మిష్నరి గారు చందాను గూర్చి తెలియజేయడం జరిగింది. అప్పుడు నేను ఈ సంవత్సరము చందా ఇవ్వకుండా ఆ డబ్బును ఆపరేషన్ కోసం ఖర్చు చేసుకుందామని భావించాను. కాని అల్లాహ్ తాలా నాకు కొంత ధైర్యానిచ్చాడు. కావున దేవునిపై నమ్మకం కల్గించుకొని మొత్తం చెందాను చెల్లించాలని నిశ్చయించుకున్నాను. అలా నిశ్చయించుకొని రెండు రోజులు కూడ కాలేదు. కాని నా కార్యాలయం నుండి నా కాలి ఆపరేషన్‌కు కావలసిన నగదును కార్యాలయం వారే చెల్లించుదురని ఒక లేఖ వచ్చింది. కావున ఇప్పుడు నేను కోరుకున్న చోట నాకు వైద్యం చేయబడును. మరల ఇట్లనిరి. ఇదంతయు కేవలం చందాల శుభముల వలనే సాధ్యమైంది. ఇది దైవికముగా జరిగిన సంఘటన ఏమాత్రం కాదు. ఎవరైతే అల్లాహ్‌పై నమ్మకాన్ని కల్గి యుంటారో వారి విశ్వాసాన్ని పటిష్టం చేయుటకు అల్లాహ్ తాలా ఈవిధముగా వ్యవహరిస్తుంటాడు. ఇందులోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యొక్క నిదర్శనము గలదు.

ఖాదియాన్ నుండి మామూన్ రషీద్ వక్ఫె జదీద్ కార్యదర్శి ఇట్లు వ్రాసిరి. సులేజా గారని ఒక మిత్రులున్నారు. కొన్ని కుటుంబ ఇబ్బందుల వలన వారి వక్ఫె జదీద్ చందా బాకి వుండిపోయెను. వారి సోదరుడు వారికిట్లు

సూచించిరి. ఇప్పుడు ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నది. తమ చందా త్వరగా చెల్లించు. కాని వారి ఖాతాలో పూర్తి చందా చెల్లించుటకు నగదు లేకుండెను. మొత్తం చందాలోని 30వ వంతు మాత్రమే నగదు వుండెను. కావున మొత్తం చందా ఎలా చెల్లించాలని వారు చాలా చింతించుచుండిరి. తుదకు తమ ఖాతాలో వున్న నగదు మొత్తం వారు చందాలో చెల్లించిరి. ఇంకా వారిట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా తరపున మహిమాన్వితముగా కొన్ని క్షణాలలోనే మొత్తం బకాయా చెల్లించుటకు అవసరమున్న నగదు మొత్తం వారి ఖాతాలో వచ్చి పడినది. కావున వారు తక్షణమే తమ వాగ్దానము మేరకు మొత్తం చందా చెల్లించిరి. వాస్తవానికి వీరు ప్రతి సారి సంవత్సరం ముగియక ముందే పూర్తి చందా చెల్లించేవారు. కాని ఈ సంవత్సరం వారి కుమారుని అనారోగ్యము వలన వారు చందా చెల్లించలేక పోయారు. వారు చాలా చింతిస్తుండిరి. కాని అల్లాహ్ మహిమాన్వితముగా వారికి తగిన ఏర్పాట్లు చేసెను. దీని వలన నా విశ్వాసము మరింత బలపడినదని వారు తెలిపిరి.

ఇండియా నుండి అబ్దుల్ మహ్మూద్ ఇన్స్‌పెక్టర్ వఖ్ఫె జదీద్ ఇట్లు వ్రాసిరి. ఒక స్నేహితునికి కిరాణ హోల్ సేల్ దుకాణమున్నది. వారు ప్రతి రోజు దుకాణము తెరువగానే వంద రూపాయలు ఒక పెట్టెలో క్రమం తప్పకుండా వేసేవారు. తద్వారా వారు తమ చందా వాగ్దానము మేరకు చెల్లించేవారు. కాని ఒక రోజు దుకాణములో చాలా తక్కువ మంది కొనుగోలుదారులు వచ్చిరి. మరుసటి రోజు దుకాణము తెరవగానే వారు వంద రూపాయల బదులు మూడు వందల రూపాయలు ఆ పెట్టెలో వేసి అల్లాహ్ తఆలాతో ఒక రకంగా వ్యాపారము చేసిరి. కావున అదే రోజు మధ్యాహ్నము తర్వాత వారి వద్దకు ఎనిమిది మంది కొనుగోలు దారులు వచ్చిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఆ రోజు చాలా మంచి ఆదాయము వచ్చెను. అల్లాహ్ తఆలా ఎవరి పట్ల సంతోషపడునో అతనికి ఎంత ప్రసాదించుననగా మానవుడు రెండు చేతులతో వాటిని దాచుకోలేడు.

మరల ఘని బాసావు ఓయో రిజన్ మిష్నరి అబ్దుల్ అజీజ్‌గారు ఈ విధముగా తెలిపారు. మస్కూతా అనే ఒక అహ్మది వృద్ధురాలు ఉండేవారు, వారికి వఖ్ఫెజదీద్ చందా ప్రాముఖ్యతను గూర్చి వివరించడమైనది. అందుకు వారిట్లనిరి. నేను నా వాగ్దానం మేరకు డబ్బును జమా చేసి ఉంచాను. కాని నేను నిన్న రాత్రి మా సోదరుని ఇంటికి వెళ్ళుచుండగా ఆ డబ్బులు ఎక్కడో పడిపోయాయి. నేను డబ్బుకోసం ప్రయత్నాలు చేస్తున్నాను. డబ్బునాకు దొరకగానే నేను చందా చెల్లించెదనని తెల్పిరి. ఆ తరువాత కూడ వారు డబ్బుకోసం చాలా ప్రయత్నాలు చేశారు కాని వారికి ఎక్కడ ఆ డబ్బు దొరకలేదు. అందుకని వారు తమకుమార్తే నుండి కొంత నగదును అప్పుగా తీసుకొని వఖ్ఫెజదీద్ చందా చెల్లించారు. చందా చెల్లించిన తరువాత కూడ వారు పడిపోయిన తన నగదును అన్వేషించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వారిట్లనిరి. నేను చందా చెల్లించి కొన్ని మీటర్ల దూరమే ముందుకు నడిచాను . ఇంతలోనే ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి ఉన్న ఆ నగదు దారి మధ్యలో పడి ఉ ఒడడం కనిపించింది. అందుకు వారికి చాలా సంతోషం కల్గింది, మరుసటి రోజు వారు తిరిగి తన వాగ్దానం మేరకు పూర్తి చందాను చెల్లించి వెళ్ళిరి. ఆపై వారు వఖ్ఫెజదీద్ చందా చెల్లించిన శుభముల వలన నేను ఎక్కడో పడిపోయిన నా నగదు నాకు తిరిగి లభించింది అని అందరికి చెప్పేవారు.

మాలి రీజన్‌లోని సకాసూ నుండి ముబల్లిగ్ అహ్మద్ బిలాల్ గారు ఈ విధముగా వ్రాసారు. ఒక నూతన అఎమదీయులు అహ్మద్ జలా గారు మన మిషన్ హౌజ్‌కు వచ్చారు. ఆపై ఇట్లు తెల్పిరి. నేను క్రమం తప్పకుండా చందా చెల్లించేవాడిని. కాని కొన్ని ఆర్థిక సమస్యల వలన నేను చందా చెల్లించలేక పోవుచున్నాను. ఒకరోజు వారు ఒక సమూహాన్ని స్వప్నంలో చూశారు. వారు ఒక విశాలమైన మార్గంలో ప్రయాణం చేస్తున్నారు. కొంత దూరం ముందుకు వెళ్ళిన తరువాత ఈ మార్గము నుండి అనేక మార్గాలు ఏర్పడ్డాయి. అలా ఏర్పడిన మార్గాలన్నియు కఠినముగా, దుర్లభంగా ఉన్నాయి. ఆ సమయంలో దుఆ చేయగా ఆకాశం నుండి ఒక వాహనం వచ్చింది. ఆ వాహనం వారిని ఆకాశం వైపు తీసుకవెళ్ళింది. ఆ దుర్లభబమైన మార్గం ముగిసిపోగానే మరల విశాల మార్గము వచ్చింది. అప్పుడు ఆ వాహనం మరల వారిని ఆ విశాల మార్గంపై వదిలి పెట్టింది. అక్కడ వారు ఒక మహాత్ముడిని చూశారు, వారిట్లు తెల్పిరి. ఈ వాహనం నిన్ను నీవు చెల్లించన చందా శుభముల వలన నిన్ను తీసుకెళ్ళింది. మరల ఇట్లనిరి. కొన్ని సందర్భాలలో సమస్యలు ఎదురవుతాయి. కాని క్రమం తప్పకుంగా చందా చెల్లించు అహ్మదీయులను అల్లాహ్ తాలా అలాంటి క్లిష్ట సమయంలో కాపాడుతాడు. ఫలితముగా ఆ అహ్మదీయ మిత్రులు తమ చందాను చెల్లించారు. ఆపై ఇట్లనిరి. ఇకపై ఎలాంటి సమస్యలు ఎదురైన ఫర్వాలేదు. ఇన్షా అల్లాహ్ చందాలు చెల్లించుటలో ఎలాంటి జాప్యం జరుగదు అని తెలిపిరి. ఇది దైవికముగా జరిగింది కాదు.

తన్జానియా అమీర్ గారిట్లు వ్రాసిరి. అరూషా రీజన్‌లోని ఒక జమాఅత్‌లో చందా గురించి పిలుపు ఇవ్వబడెను. ఒక బీద మహిళ ఫాతిమా గారు అరటి కాయలు, పండ్లు విక్రయిస్తు తమ జీవనం సాగిస్తున్నారు. వారు రెండు రోజుల తమ ఆదాయం మొత్తమును చందా వఖ్ఫె జదీద్‌లో చెల్లించిరి. తమ కుటుంబ సభ్యులను కూడ వఖ్ఫె జదీద్ చందాదారులలో చేర్పించిరి. ఇదే విధంగా ఆ జమాఅత్‌లో వున్నటు వంటి మరో మహిళకు చందా గురించి చెప్పబడెను. ఆమె మరుసటి రోజు ఉదయం 8:00 గం॥లకు మిషన్ హౌజ్‌నకు వచ్చి ఐదు వేల షిలింగ్ రూపాయలు చందా వఖ్ఫె జదీద్‌లో చెల్లించిరి. వీరు ఎటువంటి వారనగా వీరి గురించే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి. వీరు ఎలా త్యాగాలు సమర్పిస్తున్నారో చూసి ఆశ్చర్యము కలుగుతుంది. (రిసాల అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 313, అనుబంధము) మరల శ్రద్ధ కల్పించు విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. వీరికి శ్రద్ధను కల్పించినచో వారు తప్పకుండా చందాలు చెల్లిస్తారు.

మరల తంజానియాకు చెందిన అమీర్‌గారే మరొక ఘటనను గూర్చి ఇలా వ్రాసారు. గత సంవత్సరం నుండి దేశ ఆర్థిక పరిస్థితులు చాలా దయనీయముగా ఉన్నాయి. అయినా కూడ అహ్మదీయులు ఎంతో స్వచ్ఛతతో దైవ మార్గంలో ఖర్చు చేస్తుంటారు. అరూష నగరానికి చెందిన వజీర్ గారు అనే మిత్రులు పేపర్లు విక్రయించి తమ జీవనాన్ని కొనసాగించేవారు. వారికి వఖ్ఫెజదీద్‌ను గూర్చి శ్రద్ధ కల్పించగావారు శక్తిమేరకు చందా చెల్లించారు. మరల వారిట్లనిరి. ఇకపై నేను ప్రతిరోజు ఒక కప్పు చాయి తగ్గించుకొని ఆ డబ్బును చందాగా చెల్లించెదని కూడ తెల్పిరి. పేదవారు ఇలా కూడ డబ్బును జమా చేసి చందాగా చెల్లిస్తుంటారు. అందుకోసం కప్పు చాయిని కూడ వదిలి వేస్తుంటారు. ఇది అల్లాహ్ తాలా ప్రీతిని ఏ విధముగా మనం పొంద గలము అని ప్రయత్నించేవారి స్థితి.

మరల తంజానియా అమీర్ గారే ఇట్లు వ్రాసిరి. మారా రీజన్‌లో ఒక వినమ్రుడైన అహ్మదీయుడు గలడు. సాధారణముగా వారు వఖ్ఫెజదీద్ ఆర్థిక సంవత్సరము ముగియక ముందే చందా చెల్లించేవారు. కాని ఈ సంవత్సరం ఆర్థిక స్థితి గతులు సరిగా లేనందున 15వేల షిల్లాంగ్‌లు బాకి ఉండిరి. వారి వద్ద కొంత మేరయే నగదు గలదు. షిలాంగ్‌లకు కూడ అంతగా విలువలేదు. చాలా తక్కువ విలువగలదు. ఉన్న నగదును కూడ చందాగా చెల్లించినచో నెల చివరి వరకు కావాలసిన ఖర్చులకు వారి వద్ద ఏమి ఉండదనే విషయాన్ని వారు అర్థం చేసుకున్నారు. అయినా కూడ వారు అల్లాహ్ తాలాపై నమ్మకాన్ని కుదుర్చుకొని ఆ నగదును చందాగా చెల్లించిరి. మరుసటి రోజే వారి కార్యాలయం నుండి వారికి ఫోన్ వచ్చింది. గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వారి బిల్లులు మంజూరైనాయి. పైగా నూతన సంవతసరం నుండి వారి జీతం కూడ పెంచడం జరుగుతుందని తెలియజేవారు. వారు కూడ తెల్పునదే మనగా, చందా శుభముల వలనే నేను కొన్ని రోజులలో 6 రెట్లు ఎక్కువ నగదు తిరిగి లభించింది. ఇంటి ఖర్చులు ఎలా పూర్తి అవుతాయి అని ఆలోచించే వారికి అల్లాహ్ తాలా ఏ విధముగా 6 రెట్లు పెంచి ఇచ్చాడో చూడండి.

బుకీనఫాస్ నుండి కాయా రిజన్ కు చెందిన ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. అబ్దూ గారనే ఒక అహ్మదీ మిత్రులు ఇలా తెల్పిరి. వీరు చందాలు చెల్లించేవారు కాని క్రమం తప్పకుండా చెల్లించేవారు కాదు. వారిట్లు తెల్పిరి. గత సంవత్సరమే నేను ఇకపై అన్ని చందాలలో భాగస్వామ్యం పొందాలని నిశ్చయించుకున్నాను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేను చందా క్రమం తప్పకుండా చెల్లించడం ప్రారంభించాను. నేను క్రమం తప్పకుండా చందా

చెల్లించిన రోజు నుండి నా సమస్యలన్నింటిని అల్లాహ్ తాలా దూరం చేశాడు. నా నగదు, నా పెంపుడు జంతువులు, నా పంటలో కూడ చాలా శుభములు కలిగాయి. మొత్తానికి ఎన్నో సమస్యలతో సతమతమవుచున్న నేను నెమ్మది నెమ్మదిగా వాటన్నింటి నుండి ముక్తిని పొందాను. నా భార్య గర్భం దాల్చింది. హాస్పటల్ ఖర్చుల కోసం కూడ నా వద్ద డబ్బులు లేకుండెను. కాని డెలివరి సమయం వరకు అల్లాహ్ తాలా అద్భుతాన్ని సృష్టిస్తూ సహాయంను అందించెను. ఇప్పుడు వారికి ఒక కుతూరు, అల్లాహ్ తాలా తల్లి బిడ్డలను క్షేమముగా కాపాడినాడు. ఇవన్ని యు చందా శుభముల వలనే సాధ్యమయ్యాయి అని నేను విశ్వసిస్తున్నాను అని తెల్పిరి.

రష్యా ముభల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి. బదాయాఁ అద్వార్ గారు ఆర్మానియస్తులు. అయినా కూడ వీరు రష్యాలో నివాసముంటున్నారు. వారు చాలా అధ్యాయణం చేసిన తరువాత, ఒకటికి రెండు సార్లు ఆలోచించి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించన వెంటనే వారికి జమాఅత్ ఆర్థిక వ్యవస్థను గూర్చి, చందాలను గూర్చి తెలియజేయడం జరిగింది. ఫలితముగా వారు ప్రతినెల వక్ఫేజదీద్ మరియు తహ్‌రీఖే జదీద్ చందాలను క్రమం తప్పకుండా చెల్లించసాగిరి. వారు వృత్తి రీత్యా దేశంలోను, ఇతర దేశాలలోను అనేక సార్లు ప్రయాణాలు చేస్తుంటారు. వారు పర్యటణలలో ఉన్నప్పటికి క్రమం తప్పకుండా చందాలను చెల్లిస్తుంటారు. వారిది చిన్నపాటి వ్యాపారమే. అంతేగాని పెద్ద పెద్ద వ్యాపారాలు కావు, వాటికోసం వీరు ప్రయణాలు చేయడం లేదు.

అద్వార్ గారు స్వయముగా ఇలా తెల్పిరి. జనవరి 2020లో వీరు తమ పనిపై అర్మానియ వెళ్ళవలసి యుండెను. అక్కడి నుండి కాజాన్‌కు వెళ్ళవలసి యుండెను. ఇది వారికి తప్పనిసరి పని. కాని వారికి ప్రయాణం చేయుటకు కావాలసిన నగదు వారి వద్ద లేకుండెను. ఆవేదన కల్గుతుండెను. అందుకే దుఆలు కూడ చేశారు. మరల ఇట్లనిరి. ఫిబ్రవరిలో చెల్లిస్తామని చెప్పిన కంపెని వారు డిసంబర్ 30వ తేదినయే అడ్వాన్స్‌గా కొంత నగదును వారి అకౌంట్‌లో వేశారు. ఇలా మరికొందరు కూడ అడ్వాన్స్‌గా నగదు నా అకౌంట్‌లో జమా చేశారు. కావున వారిట్లనిరి. ఇది కేవలం చందాలు చెల్లించినందున లభించిన శుభములు. లేనిచో వారు నాకు ఇంత ముందుగా అడ్వాన్స్ ఎందుకు చెల్లిస్తారు. అల్లాహ్ తాలా ప్రేమా, అనురాగాల ఉదాహరణలను కేవలం ఒక్క అహ్మదీయులు మాత్రమే చూడగలరు. ఇలా వారికి అల్లాహ్ తాలాపై విశ్వాసం పెరిగింది.

అయివరికోస్ట్ నుండి సాన్ పెదరోజ్ రీజన్ నుండి ముభల్లిఘ్ సిల్‌సిలా వఖార్ గారు ఈ విధముగా వ్రాసారు. ఈ రీజన్‌లో 2014లో ఫతహాకరో గ్రామములో 20 మంది సభ్యులతో కూడిన ఒక జమాఅత్ ఏర్పడింది. ఇక్కడ జారా గారు అనే వ్యక్తి గలరు. వీరికి బుకీనాఫాస్‌లో ఉన్న అహ్మదీయులకు బంధుత్వం గలదు. ఈ జమాఅత్‌లో చురుకుగా పనిచేయు సభ్యులు జారాగారే. ఒక సంవత్సరం తరువాత వారు బుకీనాఫాస్‌కు తిరిగి వెళ్ళిపోయిరి. వారు వెళ్ళిపోవడం వలన చాలా సమస్యలు ఎదురయ్యాయి. ఎందుకనగా మిగిలిన వారు అంత చురుకుగా పని చేయలేక పోవుచున్నారు. వారికి శిక్షణ కూడ తప్పకుండా అందించాలి. మొత్తానికి జారా గారి కుమారుడైన ఈసా జారా గారిని సంప్రదించడం జరిగింది. వీరు వివాహితులు, పైగా వ్యవసాయం చేస్తుంటారు. వారిని ఖుద్దాముల్ అహ్మదియ్యా నేష్నల్ ఇజ్తిమాకు తీసుకవెళుటకు వారిని సిద్ధం చేశాము. వారికి జమాఅత్ వ్యవస్థ, జమాఅత్ ఆర్థిక వ్యవస్థతో పటిష్ట అనుబంధమును ఏర్పర్చుకోవాలని దుఆలు చేయాలని తెలుపడం జరిగింది. మరల ఇట్లనిరి. వారు డిసంబర్‌లో జల్సా సాలానకు ముందు నా వద్దకు వచ్చి 10వేల ఫ్రాంక్ సీఫాలను చందాగా చెల్లించిరి. అందుకు నేను అశ్చర్యముతో ఇంత చందాను మీరు ఏ విధముగా చెల్లించారు?. అని ప్రశ్నించాను. ఎందుకనగా చూడడానికి వారికిది పెద్ద నగదు. అందుకు వారిట్లు ఇట్లనిరి. నేను చందా చెల్లించినందున అల్లాహ్ తాలా యొక్క అనేక శుభాలను చూస్తున్నాను. ఇతరుల కన్న నా పంటలు ఎక్కువ లాభాన్ని చేకూర్చాయి. కొన్ని రోజుల క్రితం నేనొక కలలో ఒక తేజస్సు నిండిన ముఖముతో ఉన్నటు వంటి ఒక మహాత్ముడు ప్రజలను సన్మార్గం వైపు ఆహ్వానిస్తున్నాడు. మరల వీరిట్లనిరి. ఆ మహత్ముడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు. వారు ప్రపంచాన్ని సన్మార్గం వైపు ఆహ్వానిస్తున్నారు. జమాఅత్‌లో చేరు భాగ్యము నాకు లభించినందున నేను అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఇకపై కూడ నేను క్రమం తప్పకుండా చందాలు చెల్లించెదను.

ఇండియా నుండి వక్ఫె జదీద్ ఇన్‌స్పెక్టర్ గారు ఒక చిన్నారి గురించి ఇట్లు వ్రాసిరి. ఆమె గత కొన్ని సంవత్సరముల నుండి క్రమం తప్పకుండా చందా వక్ఫె జదీద్ చెల్లిస్తున్నది. ఒక సంచిలో నగదు జమా చేస్తుంటుంది. ఆమె మాటలు రావు, వినబడదు. కాని ఆమెకు లభించిన నగదు మొత్తమును చందాలో చెల్లిస్తుంది. చందా ఇస్తున్నట్లు ఆమె ఇతరులను చూచినప్పుడు ఆమెకు కూడ చందా పట్ల ఆసక్తి ఏర్పడినది.

అదే విధముగా లైబీరియా నుండి ముభల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. కెప్ మౌంట్ కాంపూటి అనే ఒక గ్రామము గలదు. అక్కడ మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌ల తరువాత అహ్మదీయులకు వక్ఫే జదీద్‌ను గూర్చి పరిచయం జేయడం జరిగింది. చందాను గూర్చి ప్రోత్సహించడం జరిగింది. ఫలితముగా సభ్యులు వరుసగా తమ చందాను తమ కుటుంబ సభ్యుల చందాను చెల్లించడం ప్రారంభించారు. ఆ సమయంలో సులైమాన్ అబ్దుల్లాహ్ కుమార్ అనే బాలులు మస్జిద్ నుండి బయటికి వెళ్ళారు. కొంత సమయం తరువాత వారు తిరిగి మస్జిద్‌కు చేరుకొనిరి. వారు 20, 20 లైబీరియన్ కరెన్సీని చందాగా చెల్లించారు. వారిట్లు తెల్పిరి. సాధారణముగా తల్లిదండ్రులు తమ పిల్లల చందాలు కూడ చెల్లిస్తున్నారు. కావున ఆ పిల్లలు స్వయముగా తమ చందాను ఎందుకు నేరుగా ఇచ్చారు ? అని తెలుసుకోవడం కోసం వారిని ప్రశ్నించగా, ఆ ఇరువురు బాలులు ఇట్లనిరి. పిల్లలు కూడ వక్ఫేజదీద్ చందాలో పాలుపంచుకోవాలని వర్తమాన ఖలీఫాగారు చెప్పిన విషయం మాకు గుర్తుంది. అందుకే మేము ఖలీఫా గారి ఆదేశాను సారం కొంత నగదును చందా గా చెల్లించడం కోసం జమా చేయడం ప్రారంభించాము. అలా మేము ఇప్పుడు చందాను చెల్లించాము. సుదూర ప్రాంతాములో ఉన్నటువంటి పిల్లలు ఖలీఫాను చూడకున్నను వారిలో స్వచ్ఛత నిండిపోయింది. దీనిని కేవలం అల్లాహ్ తాలాయే వారి హృదయంలో పుట్టించెను. వారి ఈ స్వచ్ఛతను అల్లాహ్ తాలా వృద్ధి చేయునుగాకా!. పిల్లలైనను, పెద్దలైనను, నూతన అమ్మదీయులైనను, జన్మ:తా అహ్మదీయులైనను, దైవ మార్గంలో ఖర్చుచేయడం ద్వారానే అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందగలమే విషయాన్ని గుర్తించారు. కొంత మందికి అల్లాహ్ తాలా స్వయముగా సన్మార్గంను చూపుతాడు. అందుకు ఉదాహరణలుగా నేను ఈ ఘటణలను మీ ముందు ప్రస్తావించాను. వీరందరు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాను సారం దైవ మార్గములో ఖర్చు చేస్తూ ఇతరుల కన్న ఉన్నత స్థాయిని పొందారు.

ఇప్పుడు నేను వక్ఫె జదీద్ గురించి అనగా గత సంవత్సరం వక్ఫె జదీద్ చందా త్యాగముల గురించి నివేదిక ప్రవేశపెట్టెదను. ఇలాగే నూతన సంవత్సరమును కూడ ప్రకటింతును. అల్లాహ్ తఆలా కృపానుసారము వక్ఫె జదీద్ 62వ సంవత్సరం 31 డిసెంబర్‌తో ముగిసినది. క్రొత్త సంవత్సరం జనవరి ఒకటి నుండి ప్రారంభమైనది. ఈ సంవత్సరం అహ్మదియ్యా జమాఅత్ వక్ఫె జదీద్‌లో 96 లక్షల 43 వేల పౌండ్ల త్యాగము చేసెను. గత సంవత్సరం కంటే ఈ నగదు 5 లక్షల పౌండ్లు అధికం.

ఈ సంవత్సరం ప్రపంచ వ్యాప్త జమాఅత్‌లలో ఇంగ్లాండ్ ప్రథమ స్థానము కైవసం చేసుకొనెను. అనంతరం పాకిస్తాన్, అనంతరం జర్మనీ, అనంతరం అమెరికా అనంతరం కెనడా అనంతరం భారత్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, మిడిల్ ఈస్ట్ రెండు జమాఅత్‌లు. వక్ఫేజదీద్‌లో ముందుంటామని మిడిలిస్ట్ అమీర్‌గారు తెలిపారు. అదే విధముగా ముందు స్థానంలోకి వచ్చారు.

స్థానిక కరెన్సీ ప్రకారము అధికముగా చందాలు పెంచుకున్న మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. ఇండోనేషియా ప్రథమ స్థానములో నిలిచినది. అనంతరం జర్మనీ, అనంతరం అమెరికా, అనంతరం మరో రెండు జమాఅత్‌లు గలవు. అనగా ఇంకా మూడు జమాఅత్‌లున్నవి. భారత్‌లో కూడ చెప్పుకోదగ్గ పెరుగుదల కనిపిస్తున్నది. కెనడా, ఇంగ్లాండ్, మిడిల్ ఈస్ట్ జమాఅత్‌లు. పాకిస్తాన్, ఆస్ట్రేలియా దేశముల కంటే భారత్ స్థానిక కరెన్సీ ప్రకారము ఎక్కువ పెంచుకున్నది. ఈ విధంగా ఐదవ స్థానములో భారత్ నిలిచినది.

ఆఫ్రికాలో వసూలు ప్రకారంగా మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. ఘానా, నైజీరియా, బుకీనా ఫాసు, తంజానియా, బెనీన్, గేంబియా, కెన్యా, మాలి, సేరలేవన్, కాంగూకొన్షా.

అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ సంవత్సరం వక్ఫె జదీద్‌లో చేరిన వారి సంఖ్య 18 లక్షల 21 వేలకు చేరినది. ఈ సంవత్సరం క్రొత్తగా చేరిన వారి సంఖ్య 79 వేలు గలదు.

వసూలు ప్రకారం ఇంగ్లాండ్‌లోని మొదటి పది జమాఅత్‌లు ఈ విధముగా గలవు. ఇస్లామాబాద్, అల్డర్‌షాట్, వెస్టరన్ పార్క్, బర్మింగం సౌత్, మస్జిద్ ఫజల్, పెంటి, జెలంకం, న్యూమోలడం, బర్మింగం వెస్ట్. బన్సూలో నార్త్, రీజన్ ప్రకారముగా మొదటి 5 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. బైతుల్ ఫుతుహ్ రీజన్, మస్జిద్ ఫజల్ రీజన్, మిడ్‌లాండ్ రీజన్, ఇస్లామాబాద్ రీజన్, బైఅతుల్ ఎహ్సాన్ రీజన్, అత్ఫాల్ ప్రకారంగా 10 మొదటి జమాఅత్‌లు. ఆల్డర్ షాట్, రోహెూంటెన్, పెట్ని, ఇస్లామాబాద్, మంచం పార్క్, చీమ్, లెమంగ్టన్ సీఫా, వెస్టర్ పార్క్, రీనీజ్ పార్క్, సర్ బటన్.

పాకిస్తాన్‌లో వసూలు ప్రకారం మొదటి 3 జమాఅత్‌లు ఈవిధముగా గలవు. లాహోర్, రబ్వా, కరాచి. పాకిస్తాన్ కరెన్సీ విలువ పడిపోవడం వలన వెనుకకు వెళ్ళిపోయింది. గత సంవత్సరం కరెన్సీ విలువ ఈ సంవత్సరము ఉన్నచో పాకిస్తాన్ మొదటి స్థానమును పొందేది. ఇంగ్లాండ్ అంత పెద్ద త్యాగము ఏమి చేయడం లేదు. జిల్లాల వారిగా పాకిస్తాన్‌లో మొదటి స్థానాలు ఈ విధముగా గలవు. ఇస్లామాబాద్, సియాల్‌కోట్, రావల్‌పిండి, గుజ్రాన్ వాలా, ముల్తాన్, ఉమర్ కోట్, హైదరాబాద్, డేరా ఘాజి ఖాన్, మీర్‌పూర్ నగరం, పేషావర్. పట్టణ వసూలు ప్రకారం మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. ఇస్లామాబాద్, లాహోర్ ముఖ్య నగరం, డిఫెన్స్ లాహోర్, దారుజ్జికర్ లాహోర్, గుల్షన్ ఎక్బాల్ కరాచి, సమనాబాద్ లాహోర్, రావల్ పిండి, అజీజబాద్ కరాచి, గుల్షన్ జామి కరాచి, దిల్లిగేట్ లాహోర్.

అక్కడి పరిస్థితులు చాలా దయనీయముగా ఉన్నాయి. అయినా కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా గొప్ప త్యాగాలను వారు సమర్పించారు. అత్ఫాలుల్ కార్యాలయం ప్రకారం మొదటి మూడు జమాఅత్‌లు ఈ విధముగా గలవు. లాహోర్, కరాచి, రబ్వా. జిల్లాలా ప్రకారముగా, సియాల్‌కోట్, గుజ్రాన్ వాలా, సర్గోదా, హైదారాబాద్, డేరా ఘాజి ఖాన్, షేఖూపూర, ఉమర్‌కోట్, ఒకాఢా, పేషావర్.

జర్మని జమాఅత్ మొదటి 5 ప్రాంతీయ జమాఅత్‌లు ఈ విధముగా గలవు. హెంబర్గ్, ఫ్రాంక్‌ఫోర్ట్, డిల్షన్ బాగ్, గ్రోస్ గ్రావ్, వేజ్‌బాన్, పెద్దల చందాల ప్రకారం మొదటి 10 జమాఅత్‌లు నొవైస్, రోడ్‌మార్క్, నేడా, మహ్దీ ఆబాద్, ఫోరిస్ హామ్, ఫ్రెడ్‌బర్గ్, బేనీజ్‌హామ్, లాంగన్, కోబులేంజ్, హేనావు, పని బర్గ్. పిల్లల మొదటి 5 రీజన్‌లు ఈ విధముగా గలవు. హేసన్ సౌత్ ఈస్ట్, హేసన్ మటే, తావన్స్, పీసన్ సౌత్, రేన్ లాండ్ ఫాల్స్. మొత్తానికి వాటి పేర్లు ఏమైనను జర్మని వారు చక్కదిద్దుకొని చదువుకోగలరు.

అమెరికాలోని మొదటి 10 జమాఅత్‌లు ఇలా గలవు. మేరి లాండ్, సెలికోన్ వేలి, లాస్ ఎంజిల్, హెూవేస్టన్, సెంట్రల్ వర్జీనియా, సేయిటల్, డెటరాయిట్, సౌత్ వర్జానీయా, షికాగో, నార్త్ వర్జానీయా.

కెనడాలోని మొదటి ప్రాధాన్యత గల జమాఅత్‌లు ఇలా గలవు. వాన్, కెలిగిరి, పీస్‌విలేజ్, వెంకోవర్, మిస్ సాగాలు గలవు. పెద్ద పెద్ద జమాఅత్‌లు ఇలా గలవు. దరమ్, బ్రెడ్‌ఫోర్డ్, ఎడ్‌మెంటన్ వెస్ట్, మిల్టన్ వెస్ట్, మేమోంటన్ మౌంటెన్, ఆల్టో ఈస్ట్, ఆల్టో వెస్ట్, ఏయిర్‌డరి, వీని పెంగ్, ఇబటన్ ఫోర్డ్.

భారత రాష్ట్రములలో ప్రథమ స్థానము కేరళ పొందెను. జమ్మూ కశ్మీంర్ రెండవ, కార్ణటక మూడవ అనంతరం తమిళనాడు మరల తెలంగాణ మరల పంజాబ్, మరల వెస్ట్ బంగాల్, మరల ఢిల్లీ, మరల ఉత్తర ప్రదేశ్.

ఇదే విధంగా చందా వసూలు పరంగా భారత జమాఅత్‌లలోని మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. (1) పత్తపిరిమ్ (2) ఖాదియాన్ (3) హైద్రాబాద్ (4) కాలీకట్ (5) బంగళూరు (6) కోయంబత్తూరు (7) కలకత్తా (8) కరులాయి (9) కేరంగ్ (10) పైంగాడి

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితులు దిగజారినందున కరెన్సీ విలువ తగ్గిపోయినది. కావున వారు వెనుకబడిపోయారు. అయినను వారు త్యాగములలో వెనుకంజ వేయలేదు. ఇంకా ఈ ప్రాంతములో భారత్ పాకిస్తాన్ మధ్య సంబంధములు క్షీణించాయి. భారత్‌లో అంతర్గతంగా కూడ పరిస్థితులు మంచిగా లేవు. ప్రపంచ సాధారణ స్థితులను గమనించినచో కూడ వీరు తమ వినాశానికి తామే పిలుపు నిస్తున్నట్లు కనబడుతుంది. మిడిల్ ఈస్ట్‌లో కూడ పరిస్థితులు ఏమాత్రం మంచిగా లేవు. ఈరాన్, అమెరికా, ఇస్రాయిల్ మధ్య యుద్ధము సంభవించే ప్రమాదము పెరుగుచున్నది. ముస్లిమ్ దేశముల మధ్య ఐక్యత కొరవడినది. ప్రపంచమును వినాశనము నుండి రక్షించుటకు, అల్లాహ్ తఆలా వైపు వచ్చుటకు మనము చాలా దుఆలు చేయవలెను. అల్లాహ్ తఆలా తన శుభముతో వీరికి వివేకము, తెలివి తేటలు ప్రసాదించుగాక!

క్రొత్త సంవత్సరం ప్రారంభమైనది. మనము ఒకరికొకరము శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాము. కాని చీకటి మరింత ఉధృతమగుతున్నది. ఈ సంవత్సరం శుభకరము అగుటకు మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో చాలా దుఆలు చేయవలసి వున్నది. అల్లాహ్ తఆలా ఈ సంవత్సరమును శుభదాకము చేయుగాక! ప్రపంచములోని ప్రభుత్వములు తమ ఆధిక్యతను నిరూపించుకొనుటకు ప్రపంచమును వినాశనము వైపు తీసుకెళ్లక ప్రపంచములో శాంతి, న్యాయమును స్థాపింతురు గాక! తమ స్వంత ప్రయోజనముల కొరకు, తమ దేశ స్వార్థములను పొందుటకు మానవత్వాన్ని నాశనము చేయకుందురు గాక! ముస్లిం దేశములు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బానిస అయిన మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌తో కలిసి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము ప్రపంచమంతటా వ్యాపింపజేయుటకు సహాయకులుగా చేరుదురు గాక! దైవ ఏకత్వమును వీరు ప్రపంచములో స్థాపింతురు గాక! మసీహ్ మౌవూద్ వ్యతిరేకతలో ముందంజ వేయకుందురు గాక! ఇప్పుడైతే వీరు హద్దులు దాటినారు. గతము కంటే ఎక్కువ ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించు హక్కును చెల్లించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ఈ హక్కును చెల్లిస్తు ప్రపంచములో దైవ ఏకత్వ పతాకమును ఎగురవేయువార మగుదుము గాక! ప్రపంచమును ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము నీడన చేర్చువారమగుదుము గాక! ఇందుకు తమ శక్తి సామర్థ్యములను మొత్తం వినియోగించేవారమగుదుము గాక! మనము ఇటువంటి ఆలోచన కలిగి లేనిచో, ఈ ఆలోచనతో దుఆలు చేయనిచో, తమ దుఆలతో క్రొత్త సవంత్సరములో ప్రవేశించనిచో మనము క్రొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొనుట వ్యర్థమగును.

నూతన సవంత్సర నిజమైన శుభాకాంక్షలు మనపై బాధ్యతలను మోపుతున్నది. దీనిని ప్రతి అహ్మది చిన్నా పెద్ద, స్త్రీ పురుషులు అందరు గుర్తించవలెను. ఇందు కొరకు తమ ప్రతిభ సామర్థ్యములను మొత్తం వినియోగించవలెను. తమ దుఆలలో, దైవ సంబంధము లో ఒక ప్రత్యేక పరిస్థితిని కల్పించుకొనుటకు ప్రయత్నించ వలెను. అప్పుడే మనకు ఈ సంవత్సరం నిజమైన శుభములు లభించును. అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక!


**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహాము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 06 FEB 2020 Issue No. 6.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

## దుఆ ప్రాముఖ్యత మరియు శుభాలు:

**గౌరవనీయులైన సభాధ్యక్షులు, ప్రియమైన శ్రోతలారా!**

అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహు-

నా ఉపన్యాస శీర్షిక ఏమనగా! **"దుఆ ప్రాముఖ్యత మరియు శుభాలు"**

దుఆ ప్రాముఖ్యతను తెలుపుతూ అల్లాహ్ తఆలా ఖుర్ఆన్ కరీమ్‌లో ఇలా తెల్పినాడు;-

**"వఇజా సఅలక ఇబాదీ అన్నీ ఫిన్నీ ఖరీబున్ ఉజీబు దవతద్దాఇ ఇజా దాఆని ఫల్‌యస్తజీబూలీ వల్‌యుఅ్మినూబీ లఅల్లహుమ్ యుర్షిదూన్" (అల్ బఖరాహ్: 187)**

అనువాదం:- (ఓ ప్రవక్తా!) నా దాసులు, నన్ను గురించి నిన్ను అడిగితే "నిశ్చయంగా నేను (వారికి) అతి సమీపంలోనే ఉన్నాననీ, నన్ను పిలుస్తూ ప్రార్థించేవాని పిలుపును విని నేను అతనికి జవాబు ఇస్తాను. కనుక వారు సన్మార్గం పొందడానికి, నా ఆజ్ఞను పాటించాలి. మరియు నా యందు విశ్వాసం కలిగి ఉండాలి." అని చెప్పు. **"ఖుల్ మా యఅబఉ బికుమ్ రబ్బీ లౌలా దుఆఉకుమ్" (అల్ ఫుర్ఖాన్:78)** అనువాదం:- (ఓ ప్రవక్త(స)) వారితో ఇలా అను;- మీ దుఆయే లేకపోతే, నాప్రభూ మిమ్మల్ని లక్ష్యపెట్టేవాడే కాదు.

ఇంకా ఇలా తెల్పినాడు,

**"వ ఖాల రబ్బికుము ద్ఊనీ అస్‌తజిబ్ లకుమ్" (ఘాఫిర్:61)**

అనువాదం;- మీరు నాతో దుఆ చేయండి నేను మీ దుఆలను స్వీకరిస్తాను.

**గౌరవ శ్రోతలారా!** ఇప్పుడు నేను **దుఆ** గురించి కొన్ని విషయాలను సంక్షిప్తంగా తెల్పుతాను. అల్లాహ తఆలా ఖుర్ఆన్ కరీమ్‌లో చాలా స్పష్టంగా, తిరస్కరించలేని నిదర్శణాలతో వదే, వదే అల్లాహ్ తన ప్రవక్తల, అవతారపురుషుల ద్వారా అల్లాహ్ ఒక్కడేనని మరియు ఆయన తప్ప మరో ఆరాధ్యదైవం లేదనీ, కావున మానవుడు, తన అవసరలు, కోరికలు మరియు సు:ఖ, దు:ఖాలు ఆయనకే తెలపాలనీ, మన దుఆలను, ఆలాపణలను విని వాటిని స్వీకరిస్తానని బొధించినాడు. అల్లాహ్ తఆలా, ఖుర్ఆన్ కరీమ్‌లో ఒక చోట ఇలా తెల్పినాడు;- మీరు మీ ప్రభువును బహిరంగంగానూ, రహస్యంగానూ వేడుకోండి. (ఎందుకంటే) అల్లాహ్ దుఆలను వినేవాడు. కలత చెందుతూ దుఆలు చేసేవాని దుఆలను విని వారి కష్టాలను దూరం చేస్తాడు. ఆయన తప్ప ఈ ప్రపంచంలో నమ్మి, విశ్వసించి ఆరాధించే దైవాలెవ్వరు పిలిచేవాని పిలుపును వినరు, సమాధానము ఇవ్వలేరు. వారు ఏరకమైన లాభాన్నిగాని, నష్టాన్నిగాని కల్గించలేరు. వారు సజీవులుకాదు నిర్జీవులు. మన దైవం దుఆలను ఆలకించే, కోరికలను తీర్చే సజీవ దైవము, ఆయన మన ప్రాణధమని కంటే ఎక్కువ దగ్గరగా ఉన్నాడు.

ఆయన మన దుఆలను ఇంతకు ముందు ఏవిధంగానైతే వినేవాడో అలాగే నేడు కూడా వింటున్నాడు. కావున అల్లాహ్‌ను తప్ప వేరెవ్వరిని అర్థించకపోవటమే దయామయుని దాసుల ముఖ్యలక్షణం అని తెల్పినాడు. వారి రాత్రులు సజ్దాహ్,ఖాయాముల్లో దుఆలు చేస్తూ గడుస్తాయి. వారు అల్లాహ్‌తో, ఆయన శిక్షనుండి రక్షణ కొరకు మరియు ఆయన దయను పొందేందుకై దుఆలు చేస్తూ, ఆయన్ను ప్రసన్నం చేసుకునేందుకై రాత్రింభవళు ఆరాధిస్తారు.

మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ.స), తన ఆచరన ద్వారా మనకు దుఆల ప్రాముఖ్యతను మరియు విశిష్టతను చాలా స్పష్టంగా తెల్పినారు. చిన్న, పెద్ద ప్రతి సందర్భంలోనూ, కూర్చున్నప్పుడు, నిల్చున్నప్పుడు ప్రతి చోట వారు తమ జాతికి దుఆలను నేర్పి, అల్లాహ్ తఆలాతో యాచించే పద్ధతులను తెల్పి, ఆయన ముందే సాష్టాంగాలు చేస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రవక్త(స.అ.స) జీవితపు ప్రతీక్షణం దుఆలతోనే నిండి ఉన్నది. అల్లాహ్ తఆలా బదర్ యుద్ధంలో విజయాన్ని ప్రసాధిస్తానని తెల్పినప్పటికీ, వారు దుఆలు చేయడాన్ని వదలలేదు. వాస్తవానికి వారి(స.అ.స) దుఆల ఫలితంగానే ఇస్లాంకు అద్భుతమైన విజయం దక్కింది. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) ఇలా తెల్పినారు;- "హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) దుఆల ఫలితంగానే అరబ్‌లో ఇంతకు ముందు ఏకన్ను చూడని, ఏ చెవి వినని అద్భుతమైన విప్లవం వచ్చింది.

**గౌరవ శ్రోతలారా!** హజ్రత్ ముహమ్మద్(స.అ.స) దుఆలకు సంబంధించి, చేసిన ఉపదేశాల్లో కొన్నింటిని మీకు తెల్పుతాను, ప్రవక్త (స.అ.స) ఇలా తెల్పినారు;- మన అల్లాహ్ ప్రతి రాత్రి సమీప ఆకాశానికి దిగి వచ్చి, రాత్రి మూడవజాము మిగిలి ఉండగా ఇలా ప్రకటిస్తాడు "(నన్ను) పిలిచేవారెవరైనా ఉన్నారా? నేను వారికి సమాధానమిస్తాను! నన్ను ఎవరైన అడగండి నేను ఇస్తాను! ఎవరైన నన్ను క్షమాపణ కోరండి నేను వారిని క్షమిస్తాను"అని అంటాడు (హదీఖతుస్సలిహీన్- హదీసు నెం॥ 84)

ప్రవక్త(స.అ.స)ఇలా తెల్పినారు;- "మనిషి, సజ్దహ్‌లో ఉన్నప్పుడు అల్లాహ్ తఆలాకు అత్యంత సమీపంగా ఉంటాడు. కావున సజ్దహ్‌లో అత్యధికంగా దుఆలు చేయండి" (హదీఖతుస్సలిహీన్- హదీసు నెం॥ 85)

హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఇలా తెల్పినారు;- "ఏ వ్యక్తైతే తాను ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అల్లాహ్ తఆలా తన దుఆలు స్వీకరించాలని భావిస్తాడో, వారు సు:ఖ, సంతోషాలతో ఉన్నప్పుడు అత్యధికంగా దుఆలు చేయండి" (హదీఖతుస్సలిహీన్- హదీసు నెం॥ 88)

హజ్రత్ ఉమర్ రజిఅల్లాహు తఆలా అనుహూ ఉల్లేఖనం ప్రకారం, ఉమ్రాహ్ కొరకు వెళ్ళేందుకై నేను ప్రవక్త(స)ను అనుమతి కోరగా, అనుమతిస్తూ ప్రవక్త (స.అ.స) ఇలా ఉపదేశించారు;- "ఓ నా సోదరా! నీ దుఆల్లో మమ్ముమర్చిపోకుము" హజ్రత్ ఉమర్ (ర) అంటారు, ప్రవక్త (స.అ.స) గారి ఈ మాటతో నాకు కలిగిన సంతోషం ముందు నాకు ప్రపంచ సంతోషాలన్ని తక్కువవే. (హదీఖతుస్సలిహీన్- హదీసు నెం॥ 88)

**గౌరవ శ్రోతలారా!** ఈ విధంగా మన ప్రియ ప్రవక్త (స.అ.స) స్వయంగా దుఆలు చేసి చూపించి, తన అనుచర సమాజానికి దుఆల యొక్క ముఖ్యోద్దేశ్యాన్ని, ప్రాముఖ్యతను మరియు దాని శుభాలను వివరించారు. అయినప్పటికీ ఈ కాలంలో హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) భవిష్యవాణి ప్రకారం ముసల్మానుల్లో అల్లాహ్ తలా, దుఆలపై భక్తి, విశ్వాసాలు సన్నగిల్లి, నిజమైన దైవం నుండి ప్రజలు దూరమవుతున్న ఈ సందర్భంలో అల్లాహ్ తాలా, ప్రియ ప్రవక్త (స.అ.స) యొక్క సత్యప్రేమి, దాసుడు ఈ కాలపు ఇమామ్ హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) దుఆ యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించి ముసల్మానులకు మళ్ళీ అల్లాహ్ తఆలా, దుఆలపై నిజమైన భయ, భక్తులను మరియు విశ్వాసాన్ని ఏర్పర్చి, దుఆల పట్ల శ్రద్ధను, ఆసక్తిని కల్పించారు. ప్రపంచం మర్చిపోయిన సత్య దైవాన్ని మళ్ళీ ప్రపంచానికి పరిచయం చేశారు.

**హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారు దుఆల గురించి ఇలా తెల్పినారు:-** "అల్లాహ్ తఆలా ఖుర్ఆన్ గ్రంథాన్ని దుఆతో ప్రారంభించి దుఆపైనే ముగించినాడని గుర్తుంచుకోండి. ఎందుకంటే అల్లాహ్ కరుణ లేకుండా ఏ మానవుడు కూడా పవిత్రుడు కాలేడు. మరియు ఆయన సహాయ, సహకారాలు లేకుండా సత్కార్యాలు చెయ్యడంలోనూ ప్రగతిని సాధించలేడు. ఒక హదీసులో హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) గారు ఇలా సెలవిచ్చారు;- "ఆయన జీవము ఇచ్చిన వాడు తప్ప, అందరూ నిర్జీవులే, ఆయన మార్గం చూపినవాడు తప్ప అందరూ అంధులే." సత్యం ఏమిటంటే!.. అల్లాహ్ అనుగ్రహం లభించనంత వరకు మానవుడు ప్రాపంచిక కోరికలు వదులుకోలేడు. ఆయన అనుగ్రహం కూడా దుఆలతోనే ప్రారంభమౌతుందని గ్రహించాలి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz